ANDHRA BHOOMI

SECUNDERABAD.
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం * *

Regd. A-309.

ఆంధ్రభూమి చందారేట్లు

	ఏజంట్లద్వారా	సొంతంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110681

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ సైజు అంటే పరకు కాలం అంటే 18	4-00
కంట్రాక్ట్ 100 అంటే 12 నెలలకు	„ 3-00
కంపెనీలు షేర్లు, కోర్టు టెండర్లు	„ 6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	„ 4-00

సంపుటి 3: సంచిక 299 * సికిందరాబాద్ 3-8-1963 శనివారం * 6 పేజీలు: 7 నయా పైసలు



ఎగ్జి. ఇ కేంద్రంలోని ఆఫీసర్ల భార్యలు ఆగస్టు ఒకటవ తేదీనఇచ్చిన "విందుకు" రాష్ట్రపతి రాధాకృష్ణన్ వచ్చినప్పుడు తీసిన ఫొటో.

శ్రీ పాటిల్ రాజీనామా

ప్లానింగ్ కమిషన్‌తో విభేదాల పరిణామం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు ఎన్ ఐ)

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి పదవికి శ్రీ ఎస్. కె పాటిల్ రాజీనామా సమర్పించినట్టు విశ్వసనీయంగా తెలిసినది.

శ్రీ పాటిల్ ప్రధాని నెహ్రూకు తమ రాజీనామాను సమర్పించారు. రేపు ఆయన ప్రధానిని కలుసుకుంటారని భావిస్తున్నారు.

శ్రీ పాటిల్‌కు సన్నిహితుడైన ఒక ప్రతినిధి జాబావార్తను ఖండించ జాలనని అన్నారు కాని ప్రభుత్వ ప్రకటన వెలువడేదాకా వేచి ఉండండనికూడా విలేకరులకు చెప్పారు

సహచరులతో విభేదాలు

తమ సహచరులతో, ప్రత్యేకించి ఆహారం ఉత్పత్తి పంపిణీ ధరల విషయంలో తమ విధానాలను ప్రశ్నిస్తున్న ప్లానింగ్ కమిషన్‌తో తనకున్న విభేదాల ఫలితంగానే శ్రీ పాటిల్ రాజీనామా ఇచ్చారని విశ్వసించడం జరుగుతున్నది.

కిటీ పల లోంబాయిలో శ్రీ పాటిల్ చేసిన ఒక ప్రసంగాన్ని ఆయన మంత్రివర్గ సహచరులు బహిరంగా విమర్శించడంలో గత కొన్ని రోజులలో పరిస్థితి మరీ తీవ్ర స్వరూపం దాల్చినది.

శ్రీ పాటిల్ 1959 సెప్టెంబర్ నెలలో శ్రీ జగజీవన్ ప్రసాద్ తైలు రాజీనామా ఇచ్చిన తర్వాత ఆహార వ్యవసాయ మంత్రి బాధ్యతలను స్వీకరించారు 1951లో ఆయన కేంద్ర మంత్రి వర్గంలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగా చేరారు. 1958లో రవాణా, కమ్యూనికేషన్ మంత్రి అయినారు.

బొంబాయి పి. సి. సి అధ్యక్షుని విచారం

లోంబాయిలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ బి. ఎమ్. యాజ్నిక్ ఒక ప్రకటన చేస్తూ శ్రీపాటిల్ రాజీనామా బొంబాయి ప్రజలను తీవ్రంగా నొంచివేసినదని అన్నారు

"అయితే ఇది మొత్తం మీద మహారాష్ట్రకు ప్రత్యేకించి బొంబాయికి ఒక విధంగా లాభమే" అని ఆయన అన్నారు. ఇక మీదట శ్రీ పాటిల్ తమ పూర్తి సమయాన్ని మహారాష్ట్ర, బొంబాయి సంక్షేమానికి వినియోగించగలుగుతారు

శ్రీపాటిల్ ఆదివారం రాత్రి బొంబాయికి వస్తున్నారని ఆయనను పన్నా నించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేయబడినదని బి పి.సి.సి. ప్రకటించినది శ్రీపాటిల్ 1946 నుండి 1957 వరకు బి పి.సి.సి, అధ్యక్షులుగా ఉన్నారు.

రాజీయత్నాలు

పి. టి. ఐ. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు

ప్లానింగ్ కమిషన్‌తో ప్రత్యేకించి

(మిగత 5 వ పేజీలో)

నగరంలో దక్షిణ రాష్ట్ర ముఖ్య మంత్రుల సమావేశం రద్దు

హైదరాబాద్, ఆగస్టు 2

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ సూచనపై ఈ నెల 4 వ తేదీ ఇక్కడ జరుగవలసి ఉన్న దక్షిణ రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం హఠాత్తుగా రద్దు అయింది.

శ్రీ పాటిల్ రాజీనామా ఇచ్చివట్టు వచ్చిన వార్త ఫలితంగా, ఈ సమావేశం రద్దు అయినట్టు భావిస్తున్నారు.

తూర్పుపాకిస్తాన్‌కు త్రిపురా ఆక్షేపణ

అగర్తాల, ఆగస్టు 2 పి. టి. ఐ.

త్రిపురా ప్రాంతానికి చెందిన కైలాసహర్ సబ్ డివిజన్ చుట్టూ పాకిస్తాన్ సైనిక దళాలు కందకాలు త్రవ్వడం పై త్రిపురా ప్రభుత్వం తూర్పు పాకిస్తాన్‌కు తీవ్ర నిరసన తెలియ జేసింది.

బెలోనియా, సాబ్రమ్ సరిహద్దుపైన కూడా పాకిస్తాన్ సైన్యాలు కేంద్రీకరిస్తున్నాయి.

లక్నోలో దౌర్జన్య మూకపై లాఠీఛార్జి

లక్నో, ఆగస్టు 2 (పి.టి.ఐ)

లక్నో నగరం నడిబొడ్డులో వ్యాపార కేంద్రమైన అమీనాబాద్ పార్కులో మైనారిటీ వర్గానికి చెందిన అల్లరిగుంపును చెదరగొట్టే నిమిత్తం పోలీసులు నేడు లాఠీఛార్జి చేసారు. 144వ సెక్షన్ క్రింద నిషేధం ఉన్న లౌడ్‌స్పీకర్ ఉపయోగించడానికి ఈ గుంపు యత్నించినదని అధికారులు పేర్కొన్నారు. రేపు ఇరవఖండుగ సందర్భంగా ఎట్టి అవాంతర సంఘటనలు నివర్తకుండా ముందు లౌడ్ స్పీకర్ పెట్టరాదని వారిని నిరోధిస్తున్న సమయంలో, ఆ గుంపులోని కొందరు రెచ్చిపోయి, పోలీసులపై రాళ్ళు విసిరారు. జాగ్రత్త కొరకు 144వ సెక్షన్ జిల్లా మేజిస్ట్రేటు నిన్న విధించారు

ఈ సంఘటనలో ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, తొమ్మిది మంది పోలీసులు గాయపడ్డారని జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన పత్రికా ప్రకటన తెలియచేస్తున్నది. ప్రభుత్వ రవాణా సంస్థకు చెందిన మూడు బస్సులకుకూడా నష్టం వాటిల్లింది.

అ తర్వాత, ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా నగరంలో సర్వతోముఖంగా పర్యటించి పరిస్థితి నమీక్షించారు.

డాంగేతో బ్రెజ్నేవ్ సోనోమరేవ్ చర్చలు

మాస్కో, ఆగస్టు 2 (రాయిటర్)

సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ బ్రెజ్నేవ్‌ను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటి కార్యదర్శి శ్రీ లోరిస్ సోనోమరేవ్ నేడు భారత కమ్యూనిస్టుపార్టి నాయకుడు శ్రీ ఎస్. ఎ. డాంగేను కలుసుకొని ఆయనతో స్నేహపూరిత చర్చలు జరపారని టాస్ ప్రకటించినది.

మనమే సరిహద్దులను అతిక్రమించినట్టు చైనా ఆరోపణ

పెకింగ్ ఆగస్టు 2 (రాయిటర్)

"చైనా ప్రభుత్వం పదే పదే చేస్తున్న హెచ్చరికలను సరకు చేయకుండా ఇండియా, సరిహద్దులలో బుద్ధిపూర్వకంగా ఉద్రిక్త సృష్టిస్తున్నదని" చైనా నేడు ఆరోపించింది.

భారతదళాలు పోయిన నెలలో రెండుపార్శ్వ సరిహద్దును అతిక్రమించారని ఆరోపిస్తూ, ఆ సంఘటనపై చైనా తీవ్ర ఆక్షేపణ తెలిపిన సందర్భంలో పై విధంగా ఆరోపించింది

ఇది యిలాఉండగా సరిహద్దులలో చైనాసేనలను సమీకరిస్తున్నదని ఇండియా చేస్తున్న ప్రకటనలను నవచైనా వార్తాసంస్థ తిరిగి ఖండించింది

యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘించి భారతీయులపై పాకిస్తాన్ కాల్పులు

ముగ్గురు హత్య, నలుగురి అపహరణ

శ్రీనగర్, ఆగస్టు 2 (పి టి ఐ)

పాకిస్తాన్ యుద్ధవిరమణ శ్రేణిని ఉల్లంఘించి కాల్పులు జరిపిన సంఘటనలలో కొన్ని నష్టాలు సంభవించాయని టిత్వాల్ నుండి ఇక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఇంకా పూర్తివివరాలు అందలేదు, లడఖ్ లోనికార్గిల్ నుండి జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలోని ఛాంబ్ వరకు అనేకచోట్ల యుద్ధవిరమణ శ్రేణిని పాకిస్తాన్ ఉల్లంఘించివచ్చి కాల్పులు జరపడం గత రెండుమాసాలలో ఇదే వదిహేనవసారి,

పాక్ సైనికులు జరిపిన ఈ కాల్పులలో ముగ్గురు భారతీయపౌరులు మరణించారు, వారిలో ఇద్దరు జమ్మూలో మరణించారు. ఆగ్గురు గాయపడ్డారు. నలుగురిని ఎత్తుక పోయారు:

పాకిస్తాన్ యుద్ధ విరమణ శ్రేణిని ఉల్లంఘించిన సంఘటనల గురించి ఐక్యరాజ్యసమితి పరిశీలకులకు ఫిర్యాదు చేయడం జరిగిందని కూడా ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది

యుద్ధవిరమణ శ్రేణిపొడగునా పాకిస్తాన్ భారీఎత్తున సైనా దళాల సమీకరణ జరుగుతున్నట్టు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

పాకిస్తాన్ సైనిక యత్నాలను ప్రతిఘటించడానికి భారత సైనిక దళాలు సిద్ధంగా ఉన్నాయని, పరిస్థితి జాగ్రత్తగా ఉందని అయితే రాష్ట్రభద్రతకు ఇప్పట్లో ప్రమాదమేమీ లేదని కాశ్మీర్ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ నేడిక్కడ ప్రకటించారు.

కెన్నెడీ హామీ

వాషింగ్టన్, ఆగస్టు 2 (రాయిటర్)

దూరప్రాచ్యంలో కమ్యూనిస్టు సైనా సంఘర్షణను ప్రేరేపిస్తే అమెరికా తన బాధ్యతలను అమలు జరపగలదని ప్రెసిడెంట్ కెన్నెడీ ప్రకటించారు.

ఇండియా సరిహద్దులో పెకింగ్ బలాల మోహరింపు, కొరియా యుద్ధవిరమణ శ్రేణి వద్ద సంఘర్షణలను ప్రేరేపించడంలో చైనీస్ ప్రభుత్వ ఉద్దేశ్యమేమిటో అమెరికా ఇంకా నిర్ధారణ చేసుకోలేదని కెన్నెడీ అన్నారు.

భారత సరిహద్దులో చైనీస్ సేనల మోహరింపు ప్రమాద హేతువేనీ, అనియాలో ఎంతోకాలంగా యీ లాంటి ప్రమాదాలను ఎదుర్కొంటూనే ఉన్నామని ఆయన అన్నారు.

అమెరికా హామీ లేమిటో స్పష్టమే.

(మిగత 6 వ పేజీలో)

పరస్పర దూషణలకు స్వస్తి చెప్పకపోతే తీవ్రచర్యలు

కాంగ్రెస్‌వాదులకు కేంద్రపార్లమెంటరీ బోర్డు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు.ఎన్.ఐ)

బహిరంగంగా పరస్పర నిందారోపణలకు, పార్టీ విధానాలపై విమర్శకు పూనుకొనేవారిపై అత్యంత తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు గైకొనటం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డు కాంగ్రెస్ వాదులకు నేడు హెచ్చరిక చేసింది.

పెక్కు రాష్ట్రాలలో పార్టీలో ప్రత్యర్థి వర్గాల మధ్య స్పర్థలను పరిశీలించి వాటిని రూపు మాపేందుకై తగు నిర్ణయాలను గైకొనడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను ప్రధాని నెహ్రూ నివాసంలో సమావేశమైన పార్లమెంటరీ బోర్డు నేడు అధికారం ఇచ్చింది.

తప్పిదాలు చేసిన కాంగ్రెస్ వాదిపై అయినా క్రమ శిక్షణ చర్యలు గైకొనే అధికారాన్ని ఎ. ఐ. సి. సి కి బోర్డు నేడు ఇచ్చింది.

యు. పి. సి. సి. అధ్యక్షునికి ఆదేశం

ఈ నెల 16వ తేదీన జరపాలని సంకల్పించిన పి సి. సి సమావేశాన్ని విర

(మిగతా 6వ పేజీలో)

పెరెరా ప్రకటనపై సింహళానికి ఇండియా ఆక్షేపణ

కొలంబో, ఆగస్టు 2 (పి. టి ఐ)

భారత హైకమిషనర్ శ్రీ బి. కె రహపూర్ నేడు ప్రధాని సిరిమావోతో బండారునాయకేను కలుసుకొని సైనాలోని సిలోన్ మాజీ రాయబారి శ్రీ ఎ. బి పెరేరా ఇటీవల చేసిన ఒక ప్రకటన పట్ల భారత ప్రభుత్వ ఆందోళనను ఆమెకు తెలియ పరచారు.

నిన్న సింహళ న్యాయమంత్రిగా నియమితులైన శ్రీ పెరేరా పెకింగ్ నుండి తిరిగిరాగానే భారతసరిహద్దులో సైనిక సేనల కేంద్రీకరణ జరుగుతున్నదనడం శుద్ధ అబద్ధం అని ప్రకటించారు.

ఈ ప్రకటనపై అధికార అభిప్రాయ మేదీ నేడు లభ్యం కాలేదు.

యు. పి. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం రద్దు

లక్నో, ఆగస్టు 2

యు. పి. ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తాపై విశ్వాస ప్రకటనపై పరిశీలనకు ఈ నెల 7వ ఏర్పాటు చేయబడిన లెజిస్లేచర్ పార్టీ సమావేశం రద్దు చేయబడినట్టు పార్టీ కార్యదర్శి నేడు ప్రకటించారు.

మరణశయ్యపై డాక్టర్ వార్డ్

లండన్, ఆగస్టు 2 (రాయిటర్)

అపస్మారస్థితిలో ఆస్పత్రిలో చేర్చిన 48 గంటల తర్వాతకూడా డాక్టర్ స్టైఫన్ వార్డ్ నేడు ఇంకా స్పృహలోకి రాలేదు. ఆయన ప్రత్యేకపరికరాల సహాయంతోనే ఊపిరి పీల్చుకుంటున్నారు. సైగా నిమోనియాకూడా సోకినట్టు డాక్టర్లు చెప్పారు.

సచివాలయంలో ప్లానింగ్ కు విడిగా శాఖ ఏర్పాటు

రాష్ట్రంలో ప్రణాళికా వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి చర్య

హైదరాబాద్, ఆగస్టు 2

రాష్ట్రంలో ప్రణాళికా యంత్రాంగాన్ని పటిష్టంచేసే ఉద్దేశంతో ప్రస్తుత ప్రణాళిక, పంచాయతీరాజ్య శాఖను విభజించి సచివాలయంలో 1961 సెప్టెంబరు మొదటి తేదీనుంచి ప్రత్యేకంగా ప్రణాళికాశాఖను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిశ్చయించింది.

కొత్తగా ఏర్పడే ఈ శాఖలో దిగువ తెలిపిన శాఖలు డివిజన్లు వుంటాయి. ఆయా డివిజన్లు నిర్వహించే పనులు వాటికి ఎదురుగా పేర్కొనబడినవి:

ఎకనమిక్స్: ఇది పరిశోధన, గణాంకాల వ్యవహారాలనుచూస్తుంది. మొత్తం మీద రాష్ట్ర ఆర్థిక విషయాలకు సంబంధించిన కొన్ని ప్రణాళికాంశాలను లక్ష్యంగా పెట్టుకున్న పెరుగుదల రేట్లు, పెట్టుబడి మొత్తం రేట్లు పెట్టుబడి విధానాలు, రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధికి సంబంధించి పరిశీలిస్తుంది

సాధనసంపత్తుల విభాగం, ఈ విభాగం ప్రస్తుత సాధన సంపత్తుల సంపూర్ణ సమీకరణ వినియోగానికి సంబంధించిన

(మిగతా 5 వ పేజీలో)

"మఫిలిండో" సమాఖ్య ఒప్పందంపై రాజ్యత్రయ అధినేతల సంతకాలు

సారావాక్, బోర్నియోలలో జనవాక్య సేకరణపై తిరిగి పేచీ

మనిలా ఆగస్టు 2 (రాయిటర్)

మలయా ఇండోనీషియా, ఫిలిప్పైన్స్ దేశాలను కలపి "మఫిలిండో" పేరుతో సమాఖ్యను ముస్తుందు ఏర్పాటు చేయడానికి అంగీకరిస్తూ మూడు దేశాల అధి నేతలు "మనిలా" ప్రకటనపై నేడు సంతకాలు చేశారు.

మలయా ప్రధాని తుంకుఅబ్దుల్ రహమాన్, ఇండోనీషియా ప్రెసిడెంటు సుకర్నో ఫిలిప్పైన్స్ ప్రెసిడెంటు మకాపగల్ ఈ ప్రకటనపై సంతకాలుచేశారు.

తుంకుపై ఖరిలోమార్పు

మలేషియా నిర్మాణం ఆగస్టు 31 వ తేదీనే జరగాలన్నఅభిప్రాయాన్ని తుంకు మార్చుకున్నట్లేనని,ఉత్తరబోర్నియోలో ఇండోనీషియా కోరినట్టు ఇకజనవాక్య సేకరణజరపవలసిన అవసరం లేదని ఇప్పుడు ఆయన పట్టుపట్టడం లేదని ఇక్కడ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

జనవాక్య సేకరణ జరపడానికి ఆరు వారాలు పడుతుందని, 4 లక్షల డాలర్లు అందుకు వ్యయంకాగలదని, ఈ వ్యయాన్ని మలయా,ఇండోనీషియా,ఫిలిప్పైన్స్ కలిసి భరించ వలసి ఉంటుందని ఉపాంట్ తమ ప్రతినిధితో అన్నటు "మనిలా టైమ్స్" పత్రిక నేడు ప్రకటించింది.

లండన్: మలేషియా నిర్మాణం తేదీని ఆగస్టు 31వ తేదీకి వాయిదా వేయాలన్న అభ్యర్థన తమకు అందలేదని బ్రిటిష్ ప్రభుత్వంలో కామన్ వెల్త్ సంబంధాల శాఖామంత్రి డంకన్ శాండ్స్ కామన్స్ సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రకటించారు

విదేశాంగమంత్రులసమావేశం

ఇండోనీషియా మలయా, ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రులు నేటిరాత్రి మళ్ళీ సమావేశమైనారు.

ఈ సమావేశం రాత్రంతా కొనసాగుతుందని వారుచెప్పారు.

సారావాక్ బోర్నియోలకు స్వయం నిర్ణయాధికారమివ్వడమనే అత్యంత వివాదాస్పదమైన అంశాన్ని పరిష్కరించడానికి వారు యత్నిస్తారు. ఈ అంశంపై దాదాపు అంగీకారంకుదిరి సంతకపని అయినతరువాత రాజ్యాధినేతలు తిరిగివిదేశాంగ మంత్రులకు త్రిప్పివేసారు.

ఇందుకు కారణం మలయా 'ప్రధాని కు కుఅబ్దుల్ రహమాన్ అకస్మాత్తుగా 'ఖతిన వైఖరిని' అవలంబించడమేనని తెలుస్తున్నది.

బ్రిటిష్ మనిలా శిఖరాగ్ర చర్చలను విఫలం చేయడానికి యత్నిస్తున్నదని సుకర్నో ఆరోపించారు.

పంచాంగం

శనివారం
3-8-1963

శ్రీ శోభకృతు సంవత్సర శ్రావణ శుద్ధ త్రయోదశి పగలు 3 4వ వర్జకు పూర్వాషాఢ రాత్రి 10-33 వరకు, వర్జ్యం ఉదయం 7-31 మొదలు 9-11 వరకు ఆశ్లేష శారై ఉదయం 6-51 కి ప్రారంభం, త్రయోదశి తిథి

వ్యాపారస్తులకు:— పెండి నిలవడ పత్తి నూలు తిత్తి, నూనెలు పెరుగుదల బియ్యం: గసగసాలు తగ్గి

రైతులకు:— వ్యవసాయపు పనులకు పెట్టుబడులకు సహాయము కోరుటకు మంచిది

మంచి చెడ్డలు:— అధికారులను చూచుటకు, మీటింగులకు హాజరగుటకు దానాలు దాతలకు చేయుటకు, వాత కోతలకు ప్రయాణాలకు, సినిమాకు బయలుదేరిన పనులకు, బాల్గుగంటల వరకు, మంచిది.

అదృష్ట సంఖ్యలు:— 8-8-4

ఆంధ్రభూమి

శనివారం, ఆగస్టు - 3'63

తీవ్రమైన ఆక్షేపణ తెలియచెయ్యాలి

'కొలంబో రాజ్యాలు' - అనే పేరులోనే సిలోన్ కూడా ఉందనేది అర్థమవుతుంది. చైనా దురాక్రమణ జరిపినప్పుడు ఇండియా-చైనాల మధ్య రాజీ కుదిర్చి మధ్యవర్తిత్వం నడపడానికి ప్రముఖ కృషి చేసిన వ్యక్తి సిలోన్ ప్రధాని శ్రీమతి బండారనాయకే. పనిగట్టుకుని పెకింగ్ సందర్శించి చౌఎన్-లైతో మంతనాలు జరిపి కొలంబో సూత్రాలను అంగీకరింపచేయడానికి ప్రయత్నించారు. ఫలితం ఏమైందనేది వేరేసంగతి. కాని దురాక్రమణ అనేది జరిగిందని ఆమె అంగీకరించినట్లే కదా! లేకపోతే అంతక్రమ ఎందుకు తీసుకుంటారు?

చైనా ముష్కరులు మళ్ళీ సరిహద్దులవద్ద మోహరిస్తున్నారని భారత ప్రభుత్వం ప్రకటిస్తున్నది మోహరించడం నిజమా అబద్ధమా? అబద్ధమని సిలోన్ ప్రస్తుత న్యాయశాఖా మంత్రి అంటున్నాడు. ఆయన నామధేయం ఏ. బీ. పెరీరా; ఆయన గారు మొన్నటి వరకూ పెకింగ్‌లో సిలోన్ రాయబారిగా ఉండి, యిప్పుడు మంత్రి పదవి స్వీకరించడానికి పెకింగ్ నుండి సిలోన్ వచ్చి, కొలంబో విమానాశ్రయంలో దిగగానే ఒక ప్రకటన చేశారు. "భారత ప్రభుత్వం చెపుతున్నది పచ్చి అబద్ధం. చైనా సేనలు సరిహద్దుల వద్ద కూడడం లేదు." అని ఖచ్చితంగా, గట్టిగా చెప్పారు!

అదీ ధోరణి! భారత ప్రభుత్వం పచ్చి అబద్ధమాడుతున్నదని ఆయన ఆరోపణ! శ్రీమతి బండారనాయకే ప్రభుత్వంలో న్యాయ మంత్రిగా ఉన్న ఒక నాయకుడు అధికారికంగా అలా మాటాడి అంతర్జాతీయ మర్యాదలను కూడా అతిక్రమించి నెహ్రూ ప్రభుత్వాన్ని అసత్యవాదిగా జమకడుతూంటే, శ్రీమతి బండారనాయకే పల్లెత్తు మాట అనలేదు; ఆ వ్యక్తిని మందలించలేదు సిలోన్ ప్రభుత్వానికి పాలకవర్గానికి శ్రీమతి బండారనాయకేగారికి మన పట్ల ఉన్న స్నేహభావం ఏ రకానిదో వాళ్ళ అభిమానం నిజంగా ఎవరి పట్ల ఉన్నదో మనం యికనైనా సరిగా అర్థం చేసుకుని భ్రాంతి నుండి బైట పడవలసి ఉంది.

అంత ఘోరంగా ఆ వ్యక్తి మాటాడితే మన ప్రభుత్వాన్ని పలకరిస్తే కేంద్రంలో కలిగిన ప్రతిస్పందన ఏమిటి? మన విదేశాంగశాఖ ప్రతినిధి విన్నిస్తే ఆయన నీళ్ళు నములుతూ "వాస్తవంగా ఉత్తర సరిహద్దుతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవారికే నిజానిజాలు తెలుస్తాయి" అని ఊరుకున్నారు. అంతకంటె ఎక్కువ వ్యాఖ్యానించడానికి ఆయనకు అధికారం లేకపోవచ్చు; పోనీ పై అధికారులున్నారు కదా! మంత్రివర్గం ఉన్నది కదా! పొరుగు దేశ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అంత అసభ్యంగా ప్రవర్తిస్తే, కిమ్మనకండా మింగి వేసి ఊరుకోవలసిందేనా?

ఏ. బీ. పెరీరా నిస్సందేహంగా "డిప్లమాటిక్" మర్యాదలను అతిక్రమించాడు. సభ్యత గల ఏ దేశ ప్రభుత్వ ప్రతినిధీ అలా ప్రవర్తించడు. అంతర్జాతీయ రంగంలో పాటించవలసిన కొన్ని మర్యాదలున్నాయి. రెండు దేశాలు తగాయిదా పడుతూంటే, మూడవ దేశం సానుభూతీ అభిమానం ఎటుపక్క ఉన్నప్పటికీ ఒక దేశాన్ని పట్టుకుని "నువ్వు అబద్ధమాడుతున్నావు" అనదు. అంటే ఆ దేశం ఊరుకోదు. పెరీరా ప్రవర్తన పట్ల బండారనాయకే ప్రభుత్వానికి మన ప్రభుత్వం తీవ్ర ఆక్షేపణ తెలుపడం కనీస కర్తవ్యం. శ్రీమతి బండారనాయకే ఏమని జవాబిస్తారో తెలుసుకోవడం అవసరం.

సిలోన్ దేశంలోనూ ప్రభుత్వంలోనూ, ఉన్న ఇండియా వ్యతిరేక శక్తులకు పెరీరా వంటి వారు ప్రతినిధులు. అమధ్య నొక సిలోన్ మాజీ మంత్రి యింతకంటె అసభ్యంగా మాటాడాడు. ఇండియా తన మిలిటరీ పాటవాన్ని పెంచుకుంటున్నది చైనా దురాక్రమణను ఎదుర్కోవడానికి కాదనీ సిలోన్‌ను కబళించడానికనీ తన దేశీయుల్ని హెచ్చరించాడు. చైనా కమ్యూనిస్టు పార్టీకి సిలోన్‌లో గట్టి మద్దతు ఉంది. చైనీయుల పర్యవేక్షణ క్రింద, ధన సహాయంతో, సిలోన్‌లో కొందరు ఇండియా వ్యతిరేక ప్రచార సాహిత్యాన్ని కొల్లలుగా అచ్చువేసి ఆగ్నేయాసియా దేశాలకూ, యూరప్ దేశాలకూ పంపిస్తున్నారని ఆ మధ్య కొన్ని యూరపియన్ పత్రికలే బైట పెట్టాయి. బండారనాయకే ప్రభుత్వం మన పట్ల చూపే మిత్రభావం ఆ తీరులో ఉంది!

మలయా, థాయ్‌లాండు దేశాలు తప్ప తక్కిన ఆగ్నేయాసియా రాజ్యాలన్నీ మనల్ని తూష్ణీంభావంతో వేరే చూస్తున్నాయి. ఆఫ్రికా-ఆసియా సమైక్యత అంటూ కాకిగోల చేసి, వేళాపాళా లేకండా నిద్రలో కూడా అమెరికాను దూషించి ద్వేష ప్రచారంచేసే కమ్యూనిస్టులూ యితర అభ్యుదయవాదులూ దేశంలో కొల్లలుగా ఉన్నారు. కాని ఆపత్సమయంలో మనకు సహాయం చేస్తున్న దెవరు? వెన్నుపోటుపొడుస్తున్నదెవరు? "తూర్పు-పడమరలే" విభజన నినాదాలు ఎంత అర్థరహితమైనవో యిప్పుడు అనుభవపూర్వకంగా మనకు రుజువవుతున్నది.

సిలోన్‌లో పెట్రోల్ ఉత్పత్తులపై కార్పొరేషన్‌కు పూర్తి హక్కులు

బిల్లుకు పార్లమెంటు ఆమోదం

కొలంబో, ఆగస్టు 2

సింహళంలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు దిగుమతులు సరఫరా సంపింపే మొదలైన వాటిపై హక్కులనుపూర్తిగా పెట్రోలియం కార్పొరేషన్‌కు దత్తం చేస్తున్న ఒక బిల్లును సిలోన్ పార్లమెంటు దిగువసభ నిన్నరాత్రి ఆమోదించింది.

రాజకీయ పర్యావలోకనం

అణ్వస్త్ర పరీక్షల నిషేధం: చైనా వింత ధోరణి

(ప్రత్యేక విలేఖరి)

వాతావరణంలోనూ అంతరిక్షంలోనూ, సముద్రగర్భంలోనూ అణ్వస్త్ర పాటవ పరీక్షలను నిషేధించే శాస్త్రీయ ఒప్పందం కుదిరినందుకు ప్రపంచంలోని శాంతిప్రియ దేశాలన్నీ హర్షం ప్రకటించాయి. అంతర్జాతీయ రాజకీయ రంగంలో యిదొక మైలురాయి అనీ ప్రపంచంలో ఉద్రిక్తతను సడలింపడానికి శాంతిని మస్థిరం చేయడానికి యిది దోహదం చేస్తుందనీ అని వర్ణించాయి.

ఈ ఒప్పందంపై సంతకాలు పెట్టిన మూడు దేశాలూ అభినందిస్తూ ఇరిగుభవార్త అనీ నిఖిల ప్రపంచానికి శుభోదర్కమైనదనీ ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అన్నారు. "అంధకారంలో సమతమవుతున్న ప్రపంచానికి యిదొక శాంతి రేఖ" అని అమెరికా అధ్యక్షులు కెన్నెడీ అభివర్ణించారు, ఈ ఒప్పందానికి అత్యంత ప్రాముఖ్యముందని బ్రిటిషు ప్రధాని మాక్మిలన్ అన్నారు ఈ ఒప్పందం గొప్ప అంతర్జాతీయ ప్రాముఖ్యంగల సంఘటన అని పోలియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ అభివర్ణించారు.

ఈ ఒప్పందంపై చైనా అభిప్రాయాలు వింతగా వున్నాయి. ఇది ప్రమాద భరితమైనదని చైనా అభిప్రాయం ఈ ఒప్పందం ప్రధానోద్దేశం పోషిస్తున్నదని చైనా అణగదొక్కడమేనని పెకింగు రేడియో ప్రకటించింది. చైనా శాంతి సంఘం అధ్యక్షులు క్వోమోజో చైనా ధోరణి ఏమిటో స్పష్టపరిచారు సామ్రాజ్యవాదులతో కలిసి అణ్వస్త్రాలపై గుత్తాధికారం హస్తగతం చేసుకోవేందుకు ఆదునిక తిరోగమనవాదుల పన్నాగమే యీ ఒప్పందమని ఆయన అన్నారు. ఈ ఒప్పందం దురుదేశాలతో కూడుకుని ఉన్నదని శాంఘాయ్ పాప్ అనే పెకింగ్ వార్తా పత్రిక భయాందోళనలు వ్యక్తపరిచింది

శాంతి అంతర్జాతీయ నైతిక సూత్రాలకు విరుద్ధంగా పెకింగు విరుచుకు పడడం దాని రెండు వాల్కాతత్వానికి అనుగుణంగానే వుంది

ఆసియా రాజ్యాలు తమ ప్రాంతాలలో అణ్వస్త్రాలను నిషేధించాలని 1958 జనవరిలో కెయిరోలో జరిగిన సభలో శ్రీ నెహ్రూ చేసిన సూచనను వారు యిప్పుడు ముందు బలపరిచారు.

అంతేకాదు, ఆసియా ఆఫ్రికా దేశాలు శాంతి మండలంగా వుండాలనీ, విదేశాలు అక్కడ అణ్వస్త్రాలు లేదా రాకెట్ స్థావరాలను ఏర్పరచరాదనీ ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యతా సభ తీసిన తీర్మానం ఎంతో ప్రముఖమైనదని 1958 ఫిబ్రవరి 10వ తేదీన ఒక ప్రసంగంలో శ్రీ చౌఎన్-లై ప్రకటించారు

కాని యీనాడు వారు అణ్వస్త్రాల ఉత్పత్తిని గురించి సైద్ధాంతికంగా కొంత ప్రగతి సాధించడంతో ప్రపంచంలో యితర ప్రాంతాలలో జరుగుతున్న శాంతి సాధన కృషిని విమర్శిస్తున్నారు. ప్రెసిడెంట్ కెన్నెడీ 'శాంతి ఎత్తుగడలు' కుట్రతో కూడుకున్నవనీ, రష్యన్లు విశ్వాసాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనుకుంటే, వారు ద్రోహులేననీ చైనా అంటోంది

చైనా వింత తర్కమిది "సోవియట్లు చేతుల్లో అంటే చైనా చేతుల్లో అణ్వస్త్రాలు వుంటే అని దురాక్రమణ సాధనాలు కావు అని సోవియట్లు వ్యవస్థ రక్షణకే ఉపకరిస్తాయి సామ్రాజ్యవాదులు అణ్వస్త్ర యుద్ధానికి దిగకుండా నివారిస్తాయి

కానుకూడా అణ్వస్త్రాలుగల శక్తిమంతమైన దేశంగా తయారవ్వాలన్న ఆకాంక్షే చైనీయుల యీ ధోరణికి కారణం కొరియా శాంతి సంధి దశమ వార్షికోత్సవ సభలో మావో అనుయాయి క్వోమోజో అణ్వస్త్రాలపై యిప్పుడున్న గుత్తాధిపత్యం అనతికాలంలోనే బద్దలు కొట్టబడుతుందని ప్రకటించారు.

మానవజీవితమన్నా వారి యీతి బాధలన్నా చైనాకు ఖాతరు లేదు, జపానుకు చెందిన మాజీ సైనికోద్యోగుల బృందం 1956లో చైనాలో పర్యటించినప్పుడు ఒక చైనా ఉన్నతోద్యోగి వారితో యిలా అన్నారు అణుయుద్ధమంటే మాకు భయంలేదు దానికి కారణం చైనా జనాభా 600 కోట్లుయుద్ధంలో 20 కోట్ల మంది మరణించినా యింకా 60 కోట్ల మంది మిగులుతారు. అలాగే 40 కోట్ల మంది మరణించినా యింకా 40 కోట్ల మంది వుంటారు. అప్పటికి చైనాయే ప్రపంచంలో పెద్ద దేశంగా వుంటుంది.

అణ్వాయుధాలను గురించి చైనా యిట్టి వింత ధోరణిని అనుసరించడానికి వారు మొదితనమే కారణం.

పెన్షనర్ల విధింపువల్ల రైతుల ఇక్కట్లు

రెవెన్యూ మంత్రికి శ్రీ వై. వి. కృష్ణారావు ప్రభృతుల మెమొరాండం

హైదరాబాదు, ఆగస్టు 2

జూలై 26 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశంలో చర్చించిన సమస్యలను, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు, శ్రీయుతులు వాసిరెడ్డి వెంకటావతి, కె. ఎల్. నరసింహారావు, డి. సీతారామయ్య, ఎ. వెంకటేశ్వరరావు ఒక విజ్ఞాపనపత్రంలో పొందుపరిచి రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ మాకల రామచంద్రారెడ్డికి జూలై 30 వ తేదీన సమర్పించారు. విజ్ఞాపనా పత్రంలో ఈ క్రింది సమస్యలను వారు తెలియజేసారు

రెవెన్యూ డిపార్టుమెంటువారు 15-8-63 వ తేదీన అమలు పరచిన 419 సూత్రం రైతులకు చాల కష్టాలు కలుగజేస్తున్నదని వారు తమ విజ్ఞాపన పత్రంలో విశదీకరించారు. ఆ నిబంధన ప్రకారం పత్తేదార్లకు రెండవ పంటను నీరు తీసుకోవేందుకు 20 రెట్లు పెశాల్టీని విధించారనీ, మెట్ట పొలాల పత్తేదార్లకు ప్రభుత్వ నీటివనరులనుండి అనుమతి లేకుండా నీరు తీసుకోరాదని విధించారనీ వారు శ్రీ రామచంద్రారెడ్డికి వివరించారు. ప్రభుత్వంవారు 14-5-63 వ తేదీన కొన్ని మార్పులు చేస్తూ మరొక జి. ఒ. అమలుపరచినా ప్రభుత్వ నీటి వనరులనుండి నీరు తీసుకొంటున్న పత్తేదార్లకు యీ మార్పువల్ల యేమీ లాభం జరుగలేదని వారు తెలియజేసారు. అనేక ప్రదేశాలలో వాగులపై అవుతున్న లిఫ్టుల యెకరాల పొలాలకు యింతవరకూ సాగుబడి అవుతున్న పొలాలలెక్కలో చేర్చలేదని వారు వివరించారు. వాటికి యింతవరకూ యేవిధమైన పెశాల్టీని విధించలేదని వారన్నారు, కాని యీ యేడు 20 రెట్లు పెశాల్టీలు విధిస్తూ ప్రభుత్వవారు ఆదేశాలు పంపారని వారన్నారు. ఈ ఆదేశంలోవున్న కష్టాలను వారు శ్రీ రామచంద్రారెడ్డికి వివరించి యీ ఆదేశాలను వుపసంహరించవలసిందిగా కోరారు. ఇంతవరకూ సాగుబడి అవుతున్న ఆయకట్టులుకాని పొలాలను న్యాయ సమ్మతంగా లెక్కలోకి చేర్చమని వారు శ్రీ రామచంద్రారెడ్డిని అభ్యర్థించారు.

శ్రీ రామచంద్రారెడ్డి ప్రతినిధి వర్గం వారి విజ్ఞాపనను శ్రద్ధగా ఆలకించి పెశాల్టీలను తీసివేస్తామని తెలియజేసారు అక్రమంగా సాగుబడి అవుతున్న పొలాల విషయం వొక్క రెవెన్యూ డిపార్టుమెంటువారే కాక పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు వారికి కూడా సంబంధించిన విషయమనీ వారి సలహాలను తీసుకున్న తరువాత ఆ విషయమై నిర్ణయం చేస్తామనీ వారు తెలియజేసారు.

1956లో గ్రామాలలోని యీనాములను రద్దు చేస్తూ ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన చట్టం చాలమంది రైతులకు నష్టం కలిగించిందనీ వారు పేర్కొన్నారు, ఆ గ్రామాల యీనాములలో ప్రస్తుతం రైతులు భూమిమీద సర్వహక్కులను అనుభవిస్తూ, వస్తున్నలు మాత్రమే యీనాంధారులకు చెల్లిస్తున్నారన్నారు. కనుక సెక్షన్ 3 (2) డి చట్టాన్ని ప్రవేశపెట్టాలని వారు రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తి చేశారు పొలాలం సర్వేలో వున్న లోపాలను సవరించే విషయాన్ని వారు రెవెన్యూ మంత్రి ప్రస్తావించి, అప్పీళ్ళకు కొందరు గడువు పెంచాలనీ, పాటని విధించేందుకు ప్రత్యేక నిబంధనని యేర్పాటు చేయాలనీ వారు అభ్యర్థించారు.

తెలంగాణా ప్రాంతంలో అక్రమంగా జరుగుతున్న పొలాల అమ్మకాన్ని మాన్పించేందుకు త్వరలో ఒక శాసనాన్ని రూపొందించనని వారు శ్రీ రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి చేసారు. వచ్చే శాసనసభ సమావేశం అందుకు ఒక బిల్లు ప్రవేశపెడతామని శ్రీ రామచంద్రారెడ్డి వారికి తెలియజేసారు.

ఇండియాలో అమెరికా రాయబారి పర్యటన కార్యక్రమాలు

సహేతుకమేనని గాల్‌బ్రెత్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఎ.పి.)

ఇండియాలో మాజీ రాయబారిగా తన కార్యకలాపాలను ప్రొఫెసర్ గాల్‌బ్రెత్ నేడిక్కడ సమర్థించుకొన్నారు.

న్యూయార్క్ టైమ్స్ పత్రికకు వ్రాసిన సంపాదక లేఖలో ఇండియాలో వివిధ ప్రాంతాలను తాను సందర్శించడం సహేతుకమే అని గాల్‌బ్రెత్ పేర్కొన్నారు.

మననుండి లభించే సహాయం ఏలా వినియోగపడుతున్నది మనం చూడాలని భారతీయులు అభిలషిస్తారు. అంతేకాక మన కార్యకలాపాలను ఏలా జరుగుతున్నాయో పరిశీలిస్తుండటం కూడా సహజమే అని ఆయిన అన్నారు.

మాస్కో ఒప్పందానికి అమెరికా పార్లమెంటు ఆమోదం తథ్యం

ప్రెసిడెంట్ కెన్నెడీ ఆశాభావం

వాషింగ్టన్, ఆగస్టు 2 (రాయిటర్)

అణ్వస్త్ర పరీక్షల పాక్షిక నిషేధంపై ఇటీవల మాస్కోలో అగ్రరాజ్యత్రయం మధ్య కుదిరిన ఒప్పందాన్ని అమెరికా పార్లమెంటు ఆమోదించగలదనే తన దృఢ విశ్వాసమని ప్రెసిడెంట్ కెన్నెడీ నిన్న ప్రకటించారు.

ఆ ఒప్పందాన్ని ధృవీకరించక పోవడం పొరపాటవుతుందనే భావగలదని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రెసిడెంట్ కెన్నెడీ అన్నారు.

ఆ ఒప్పందం వల్ల అంతర్జాతీయ సంరక్షితమైనదని ప్రపంచం శాంతియుత వర్గంలో పురోగమించగలదనే ఆశాభావాన్ని కల్పిస్తున్నదనీ ఆయన అన్నారు.

ప్రస్తుత సమయంలో ప్రాథమిక శిఖరాగ్ర సమావేశం వల్ల అంతగా ప్రయోజనం ఉంటుందనివించడం లేదని ఆయన అన్నారు.

స్నేహ సహకారాల ద్వారా సమస్యల పరిష్కారం

శ్రీ మనూభాయ్‌షా ఉద్బోధ

రంగూన్ ఆగస్టు 2 (పి.టి.ఐ)

బర్మాలో భారతీయులు యెదుర్కొంటున్న పెద్ద చిన్న సమస్యలన్నీ శాంతియుత యిద్దరూ సహకారంతోనూ, స్నేహ దృష్టితోనూ పరిష్కరించుకోవచ్చునని కేంద్ర అంతర్జాతీయ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ మనూభాయ్‌షా అభిప్రాయపడ్డారు.

తన గౌరవార్థం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సంఘం వారు బర్మా ఛాంబర్ కమిటీ కార్యవర్గ సభ్యులు యేర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ మనూభాయ్‌షా పైవిధంగా అన్నారు. శ్రీ మనూభాయ్‌షా ఏరోజులు బర్మాలో పర్యటించేందుకు వచ్చారు ప్రస్తుతం ప్రతి దేశంలోనూ యేదో వాతావరణంలో యిటువంటి సమస్యలున్నాయన్నారు శ్రీ షా.

భారతీయులు తమ సమస్యలను న్యాయబారి ద్వారా భారత ప్రభుత్వానికి తెలియజేయాలని శ్రీ షా భారతీయులకు సలహా యిచ్చారు.

"రెండు దేశాల మధ్యవున్న స్నేహ సహకారాలతో యీ సమస్యలను భారతీయులు, బర్మావారు పరిష్కరించుకోవచ్చునటంలో సందేహం లేదన్నారు" శ్రీ మనూభాయ్‌షా.

ఈ వుదయం తనను కలుసుకోవటానికి వచ్చిన విదేశ సంఘం అధ్యక్షులతో జనరల్ నెవిన్ ప్రభుత్వం నిర్మాణాత్మకంగానూ, అభివృద్ధికరంగానూ వున్నదని చెప్పారు శ్రీ షా.

ఇండియా, బర్మాల మధ్య బుద్ధదేవుని శాలం నుంచి యిప్పటి వరకూ ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు కొనసాగుతూనే వున్నాయని శ్రీ షా వివరించారు

భారత విదేశ వ్యాపారం అభివృద్ధి చెందుతున్నదన్నారు. వ్యాపారస్థులు నీతి, నిజాయితీలను కలిగివుంటేనే ఎగుమతి దిగుమతి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని శ్రీ షా పుష్టాటించారు.

సమావేశం మొదట్లో శ్రీ కుల్ దీప్ సింగ్ బర్మాలో భారతీయుల సమస్యలను శ్రీ మనూభాయ్‌షాకు వివరించారు.

ఈనెల 16 న ఢిల్లీలో ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ల సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

కేంద్ర కార్మిక, ఉద్యోగ సాధన ప్లానింగ్ శాఖల ఉపమంత్రి శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ ఈనెల 16వ తేదీన ఇక్కడ ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ల సమావేశానికి ప్రారంభోత్సవం జరపగలరు.

మనిలా శిఖరాగ్ర సభ మరో రోజు కొనసాగింపు

మనిలా, ఆగస్టు 2 (ఎ.పి.)

మలేసియా మలయన్ సమైక్యతా సమస్యలపై ఇక్కడ జరుగుతున్న మూడు దేశాల శిఖరాగ్ర సమావేశం ఆదివారందాకా కొనసాగుతుందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

పూర్వ నిర్ణయం ప్రకారం రేపటితో ఈ ప్రస్తుత సమావేశం ముగియవలసి ఉన్నదనీ అయితే "కొన్ని సమస్యల పరిష్కారానికి, బిలు కల్పించే నిమిత్తం మరో రోజు కొనసాగించాలని నిర్ణయమైనట్టు అధికార ప్రతినిధి వివరించారు.

నేడు ఉదయం మలయా ఇండోనీషియా ఫిలిప్పైనుల విదేశాంగమంత్రులు రెండు గంటల సేపు చర్చలు జరిపిన మీదట అదితలు మధ్యాహ్నం సమావేశమైనారు.

మనిలా ప్రకటన ముసాయిదా రచనలు విదేశాంగ మంత్రులు నేడు ముగించారు. ఈ మూడు దేశాల వద్దత ఈ ప్రకటన తెలుపుతుంది.

ఇంకా చర్చించ వలసిన సమస్య యేమిటో ఆయన పేర్కొనలేదు.

పొన్నూరు, హైద్రాబాద్ కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు ప్రారంభం

పొన్నూరు ఆగస్టు 2 (స్వ వి.)

పొన్నూరు—హైదరాబాద్ మధ్య కొత్తగా ప్రవేశ పెట్టిన ఎక్స్‌ప్రెస్ బస్, నేటి ఉదయం 10-00 గంటకు పొన్నూరు నుండి బయలు దేరింది. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు శ్రీ అధరాపురపు శేషగిరిరావుగారు హైదరాబాదుకు మొట్ట మొదటి టిక్కట్టు కొని సర్వీసుకు ప్రారంభోత్సవం చేశారు. వ్యాపారస్థులకు, రాజకీయ నాయకులు ఈ పరిసర ప్రాంతములలోని ప్రజలకు ఈ సర్వీసు చాల ఉపయోగకరంగా ఉంటుంది పొన్నూరులో డిపో యేర్పాటు చేసే యెడల మరో కొన్ని సౌకర్యాలు యేర్పడ వచ్చని ప్రజలు ఆశిస్తున్నారు ఇప్పుడు పొన్నూరులో ఆ బస్సులు రాత్రి నిలువ ఉంటున్నాయి ఆఫీసు సౌకర్యము సరిగా లేదని తెలియవస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షలని షేధ ఒప్పందం: రాజకీయ ప్రాముఖ్యం

అణ్వస్త్ర పరీక్షలను నిషేధించే పాక్షిక ఒప్పందం కుదిరినందుకు ప్రపంచంలో దాదాపు అన్ని దేశాలలోనూ కొంత సంతృప్తి వ్యక్తం అవుతుంది — "హమ్మయ్య" అనిపించుతుంది.

రేడియో ధార్మిక శక్తివల్ల మానవుల ఆరోగ్యానికి కీడులేనే అణ్వస్త్ర ప్రయోగాలకు ఈ ఒప్పందం స్వస్తి చెబుతున్నదనుకున్నట్టుగా తెలియవస్తుంది ఒప్పందం కుదరకపోతే అమెరికా, రష్యాలు మళ్ళీ వాతావరణంలో అణ్వస్త్ర ప్రయోగాలను జరిపి ఉండేవి రష్యా జరిపే కొన్ని ప్రయోగాలన్నీ మానవుల ఆరోగ్యానికి నిజంగా పెద్ద పర్వతి ఉండేది ఈ పెద్ద తొలగినది కనుక ఇప్పటి ఒప్పందం పట్ల హర్షం.

సత్యప్రతిష్ఠగల గట్టివాడ రాజకీయ కారణం కూడా ఉన్నది ప్రపంచ శాంతికి గట్టి పునాదులుగా విని యోగపరచి పరిమిత ప్రయోజనాలను సాధించే ఒప్పందములను స్టాలిన్ మరణం తరువాత రష్యాలో పాశ్చాత్య రాజ్యాలు కుదుర్చుకొనడం సాధ్యం కావచ్చని ప్రపంచ మంతా భావించినది.

తదనుగుణమైన మొదటి పర్యాటు 1955 లో జరిగినది. అప్పటికి ఎనిమిది సంవత్సరాలు గా అవలంబించుతున్న

ఎలిజబెత్ బార్కర్

విధానమును పరిరక్షించుకుని ఆస్ట్రియా ఒప్పందాన్ని రూపొందించడానికి సోవియట్ రష్యా అంగీకరించినది స్వతంత్ర ఆస్ట్రియా ఏర్పడినది

దురదృష్టవశాత్తు అంతటలో ఆగిపోయినది ఆశ్చర్యమే. 1956లో హంగరీలో విప్లవాన్ని అణచివేసినది రష్యా. 1958 లో బెర్లిన్ సమస్య 1961లో అణ్వస్త్ర ప్రయోగాలను రష్యా మళ్ళీ ప్రారంభించడము జరిగినది.

ఇక ఇప్పుడు ఈ ఒప్పందం 1955 తరువాత పాశ్చాత్య రాజ్యాలకూ రష్యాకూ మధ్య జరిగిన పెద్దఒప్పందం ఇది. కనుక ఇది ప్రాముఖ్యంగల రాజకీయ సంఘటన అవుతున్నది.

బ్రిటన్ అమెరికా ఏమి అడిగినవి?

భూమిలోపల జరిగే అణ్వస్త్ర ప్రయోగములతో సహా అన్నిరకముల ప్రయోగములనూ నిషేధించే ఒప్పందం కుదిరి ఉంటే తనిఖీలకు తగు కట్టుదిట్టాలతో నిరాయుధీకరణ అవకాశాలు ఎక్కువై ఉండేవి. బ్రిటన్, అమెరికాలు ఇందుకే కృషి చేసినవి. తనిఖీ ఏర్పాట్లు వేగుల చర్యలు కాకుండా, పటిష్ఠమైన కట్టుదిట్టాలు చేసామన్నారు. కాని, అట్టి నిర్ణయం చేయడానికి రష్యా ప్రధాన మంత్రి శ్రీ క్రుశ్చేవ్ ఇంకా సిద్ధపడలేదు.

కాబట్టి భూమిలోపల జరిగే ప్రయోగాలు కాక, తనిఖీలతో నిమిత్తం లేని మిగతా అన్ని రకముల ప్రయోగములనూ నిషేధించే ఒప్పందంతో తృప్తి పడవలసి వచ్చినది పాశ్చాత్య రాజ్యాలు. పూర్తి నిషేధ ఒప్పందం గురించిన ఆశ పూర్తిగావదులుకోలేదు. పాశ్చాత్య రాజ్యాలు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ యుథాంట్ కు పంపిన సందేశంలో బ్రిటన్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ చెప్పినట్టు అంతర్జాతీయ ఉద్రేకాలను సడలించి, నిరాయుధీకరణకు తోడ్పడే యేర్పాట్లలో యీ ఒప్పందం మొదటిది కావచ్చు.

ప్రస్తుత ఒప్పందం ఒక లక్ష్యం అనీ, కొత్త ప్రయోగాలకు అయ్యే విపరీత వ్యయాన్ని నివారించే సాధనమనీ. వినూత్న కృషికి ప్రారంభమనీ సోవియట్ రష్యా భావించుతున్నదో లేదో తెలియదు.

కొత్త విజయాలను సాధించాలని మూడు రాజ్యాలూ వాంఛించుతున్నట్టు మాస్కో ప్రకటన విశదం చేస్తున్నది.

"నాటో" "వార్సా" సంధి రాజ్యాల మధ్య నిరాక్రమణ ఒప్పందం జరగాలని పట్టుపడుతున్నదిసోవియట్ రష్యా మాస్కో ప్రకటన స్పష్టం చేసున్నట్టు ఈ రెండు అంశాలమధ్య కలవలేదు. నిరాక్రమణ సంధి చాలా తేలిక వ్యవహారం. ఎవరికీ ఆక్షేపణలేనట్టిది. నిమితి నిబంధనావళి ప్రకారం నిర్వర్తించవలసిన బాధ్యతలకు అవరోధం కానంతవరకూ, ఇతర సౌకర్యాలు ఏర్పడే పరిస్థితిలో ఇట్టి నిరాక్రమణ ఏర్పాట్లు ప్రయోజనకరములేనని గతంలో పాశ్చాత్యరాజ్యాల అభిప్రాయము.

జర్మనీ వైఖరి

ఏమైనా 'నాటో' రాజ్యాలన్నీ విశేషించి జర్మనీ జాగ్రత్తగా పరిశీలించవలసిన అంశం ఇది మంతనాలను ప్రారంభించే ముందు 'నాటో'లోని ఇతర మిత్రులను సంప్రదించవలసి ఉంటుంది. అమెరికా, బ్రిటన్.

ఈ అంశముపై జర్మనీ వైఖరి గురించి కొన్ని అపోహలున్నవి — ఒక్కొక్కసారి తప్పుగా చెప్పడం కూడా జరుగుతున్నది. జర్మనీ ఐక్యతను సాధించే విషయంలో బలప్రయోగానికి స్వస్తి చెప్పినది జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్.

అయితే దురాక్రమణ సంధివల్ల తూర్పు జర్మనీ కమ్యూనిస్టు ప్రభుత్వమును గుర్తించినట్టు అర్థంవస్తే అనహజంగా జరిగిన జర్మనీ విభజనను న్యాయబద్ధం రీత్యా గుర్తించినట్లవుతుందే మోనని పశ్చిమ జర్మనీ భయము ఐక్యరాజ్య సమితి శాలూకు నిర్వర్తన అమోదించిన ఐర్లెండ్ తీర్మానం ధోరణిలో ఇంతవరకూ అణ్వస్త్రములు లేని దేశాలకు ఇక ఇప్పుడు అవి వ్యాపింపకుండా ఏర్పాట్లు చేయవలసిన తరుణం వచ్చినదని అమెరికా బ్రిటన్‌లు అభిప్రాయపడుతున్నవి.

అంతరి సంగతి— ఆకస్మిక దాడులు జరుగడానికి వీలులేకుండా చేయదగు ఏర్పాట్ల సంగతి ఆదిలో పాశ్చాత్య రాజ్యాలు చేసినవి ఈ ప్రతిపాదనలు ఇప్పుడు శ్రీ క్రుశ్చేవ్ కొత్తగా ఈప్రతిపాదనలు చెబుతున్నారు విస్తృత ప్రాంతంలో పైస్యాలనుగానీ ఆయుధములనుగానీ పరిశీలించడానికి వీలు లేకుండా కీలక ప్రాంతాలలో పరిశీలకులను నియమించా

అమెరికా, రష్యా సైనిక సహాయాలు

సమన్వయ రచడం చిక్కులకు దారితీస్తుందని ఇండియాకు వాషింగ్టన్ వివరణ

వాషింగ్టన్, ఆగస్టు 1 (ఎ పి)

అమెరికా, రష్యా ఉభయ గుడేశాల ఆయుధ సహాయాన్ని కలగాపులగం చేసే పక్షంలో సైనిక, విదేశాంగ విధానాలకు సంబంధించిన సమస్యలు ఉభయ దేశాల మధ్య ఉత్పన్నం కాగలవని ఇండియాకు అమెరికా తెలిపినట్టు అధికార వర్గాల వారు నేడు ఇక్కడ వెల్లడించారు.

మాస్కోలో చర్చలు జరిపిన భారత అధికార బృందం రష్యాతో ఒప్పందం కుదుర్చుకోలేక పోయిందని వారు అన్నారు.

అమెరికా రష్యా ఉభయదేశాలు తమ సేనల సహాయాన్ని కలగాపులగం చేయడం జరుగుతుందని వాషింగ్టన్ భారత ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్టు ఈ వర్గాలవారు అన్నారు.

మాస్కోలోని భారత అధికార బృందం తిరిగి వచ్చాక ఈ విషయంపై ఇండియాలో సమీక్షించి సంతృప్తికరమైన మార్గాలను కనుగొనాలని అమెరికా వాంఛిస్తున్నట్టు ఈ వర్గాల వారు అన్నారు.

పోర్చుగల్‌తో మలగాసీ రిపబ్లిక్ తెగతెంపులు

టనానారివ్, ఆగస్టు 2 (రాయిటర్)

మలగాసీ రిపబ్లిక్, పోర్చుగల్‌తో దౌత్య సంబంధాలను నేడు రద్దు చేసినట్లు అధికారిక్యా ఒక ప్రకటన వెలువడింది.

ట్యునీషియా నిర్ణయం

ట్యూనిస్, ఆగస్టు 2 (పి టి ఐ)

పోర్చుగల్‌తో ఉన్న దౌత్య సంబంధాలను రద్దుచేసుకొనుటకు ట్యునీషియా నేడు నిశ్చయించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

విదేశాంగశాఖ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ఈ నిర్ణయం ఇక్కడి పోర్చుగీసు దౌత్యకార్యాలయానికి నేడు ఉదయమే తెలియచేసినట్టు పేర్కొనబడినది.

ఇండియా వస్త్రాల ఎగుమతులు

వాణిజ్యబోర్డు అధ్యక్షుని వివరణ

లండన్, ఆగస్టు 2 (రాయిటర్)

భారత దేశపు వస్త్ర, పెట్రోలియం పరిశ్రమ ప్రతినిధులు త్వరలో, దిగుమతుల వర్గీకరణను గురించి బ్రిటిషు ప్రతినిధులతో చర్చలు జరుపనున్నందుకు, యిక్కడ వాణిజ్య బోర్డు అధ్యక్షులు శ్రీ యస్. శె. ఇరోల్ యిక్కడ కామన్సు సభలో ప్రసంగిస్తూ కన్సర్వేటివు సభ్యుడు సర్ జాన్ హార్లో అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వకంగా సమాధానం చెప్పారు. సర్. జాన్ యిలా ప్రశ్నించారు: తక్కువ "ధరలు గల, దిగుమతి సరుకుల వర్గీకరణాన్ని గురించి బ్రిటిషు ప్రతి పాదిశాకులు పంపిన అభ్యర్థన విషయమై ఆలోచించారా?

వర్గీకరణలో సహేతుక విధానము వాంఛనీయమని ప్రభుత్వం భావిస్తుంది. స్వదేశపు మార్కెటులో కాటన్ వస్త్రాలకు ధరలలో మార్పు కలుగకుండా తేయటానికి యిది ప్రయత్నమైన విధానము అని ఆయన అన్నారు.

"మన స్వదేశ పరిశ్రమకు గాని వరుకు అను ఎగుమతి చేసే యితర దేశములకు [illegible] ముగా [illegible] నేను విశ్వసించలేదు. సరుకులను ఎగుమతి చేసే దేశములకు యితర [illegible] ద్రవ్య వేరణ మిక్కిలి ప్రయోజనకరమైనది.

అత్యవసర పరిస్థితిపై చర్చాగోష్ఠి

విద్యార్థుల ఉత్సాహం

హైదరాబాద్, ఆగస్టు 2

"అత్యవసర పరిస్థితి కొనసాగాలని యీ నాడు అభిప్రాయపడుతున్నది" అనే శీర్షికపై సమాచార, పౌరసంబంధాల శాఖలోని సమాచార కేంద్రంలో 1968 జూలై 31 వ తేదీన సాయంత్రం 5 గంటలకు చర్చాగోష్ఠి జరిగింది. యీ గోష్ఠిలో 7 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేటు శ్రీ ఆర్. కృష్ణమూర్తి ఉపన్యాసకులుగా పాల్గొన్నారు. సమాచార పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ నర్సింగరావు మాన్యి వక్తలకు స్వాగతం చెప్పారు. హైదరాబాదులోని వివేక వర్ధనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సెల్వాల్కర్ చర్చాగోష్ఠికి అధ్యక్షత వహించారు.

చర్చాగోష్ఠి చాలా ఆసక్తికరంగా జరిగింది. కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహం చూపారు. డాక్టర్ సెల్వాల్కర్ చర్చాగోష్ఠి సమాప్తం చేస్తూ విద్యార్థులు ముఖ్యంగా ఇటువంటి అత్యవసర పరిస్థితి సమయంలో క్రమశిక్షణతో మెలగాలని ఉద్బోధించారు.

"పరిశ్రమకై ఎదురుచూడకండి శక్తి [illegible] దక్షత లేకుండా మాతృదేశ సేవచేయండి" అని ఆయన హితవుచెప్పారు.

[illegible] విద్యాలయం ఆర్ట్స్ కళాశాల [illegible]ని కుమారి మనోహరావును ప్రథమ [illegible]గా, ఇంజనీరింగ్ కళాశాల [illegible] శ్రీ ఆర్. శేషాద్రిని ద్వితీయుడ[illegible]గా సెలక్ట్ చేశారు. డాక్టర్ సెల్వాల్కర్, శ్రీమతి వనజా అయ్యంగార్, శ్రీ [illegible]రసింహారావులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

అంచనాల సంఘ సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 2

[illegible] చక్కర ఫ్యాక్టరీల బడ్జెటులను మరింతగా పరిశీలించుటకు, మొలాసెస్ అల్కాహాల్ని, వంపిణిని గూర్చి [illegible] తెలుసుకొనుటకై ఎస్టిమేట్స్ కమిటీవారు (మెలానిన్ కంట్రోలర్) ఏర్పరచుటకు అంచనాల సంఘం 1968 ఆగస్టు 18వ తేదీ మంగళవారం హైదరాబాదులోని విధాన సభా భవనాలలో కమిటీ గదిలో సాయంకాలం 3 గంటలకు సమావేశ మౌతుంది. అవసరమైతే మరుసటి రోజునకూడా యీ సమావేశం జరుగుతుంది.

రవీంద్రనాథ్‌టాగోర్ నాటికల తెలుగు అనువాద గ్రంథం "రవీంద్రుని నాటికలు" ఆవిష్కరణ సభలో రాష్ట్రపతి (ఎడమ చిత్రం) డాక్టర్ రాధాకృష్ణన్ (కుడివైపు చిత్రం) ఆ సందర్భంలో ప్రదర్శించిన "జైభవాని" అనే తెలుగు నాటకంలో ఒక దృశ్యం

50 లక్షల ఏళ్ళనాటి పక్షి అవశేషాలు

మాస్కో, ఆగస్టు 2

జార్జియన్ శాస్త్రజ్ఞులు ఒక కొండ ప్రాంతంలో జరిపిన త్రవ్వకాలలో పసుపుపచ్చటి గట్టి ఇసకరాతి పొరను చూశారు. ఈ పొర ఒకటిన్నర మీటర్ల మందమున్నది. దానిమీద పురాతన అలువృక్షాల ఆకుల ముద్రలన్నాయి. 50 లక్షల ఏళ్ళ క్రితం యిక్కడు డిన సముద్రంలో యీ కొండ ఏర్పడింది.

కామన్‌వెల్త్ దేశాల హైకమిషనర్ల సమావేశ

లండన్, ఆగస్టు 2 (ఎ పి)

మాస్కో అణ్వస్త్ర పాటవ పరిమితి నిషేధపు ఒప్పందాన్ని గురించి బ్రిటిషు విదేశాంగ కార్యదర్శి లార్డ్ హోమ్ కామన్‌వెల్త్ దేశాల హైకమీషనర్లకు సంక్షేపంగా చెప్పారు.

ఈ సమావేశం విదేశాంగ కార్యాలయంలో జరిగింది.

వచ్చే సోమవారం నాడు మాస్కోలో సంతకాలు జరిగే ఒప్పందం విషయంలో, బ్రిటిష్ ప్రభుత్వ విధానాన్ని బ్రిటను యొక్క భాగస్వాములకు తెలియపరచటమే యీ సమావేశపు ముఖ్యోద్దేశమని అధికార వర్గాల వారు చెపుతున్నారు

ఈ ఒప్పందం పెద్ద పాధారణంగా సంతకాలు చేయటానికి పూర్వమే మాస్కోలో అగ్రరాజ్యాలైన బ్రిటన్, సోవియట్ యూనియన్, అమెరికాల మధ్య జరిగిన సంభాషణలను గురించి కూడా లార్డ్ హోమ్ చర్చించి వుండవచ్చునని భావిస్తున్నారు.

నేపా వీరులకు రాష్ట్రపతి అవార్డులు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (యు ఎస్ ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ "మహావీర్ చక్ర"ను నేపాలరాజ్యంలోను కాంగోలోను, విశిష్ట సాహసాన్ని ప్రదర్శించిన శ్రీ నాయక్ జైసింగ్ నకు (పంజాబు రెజిమెంటు సిపాయి — జాన్సీ రాణి (పంజాబు రెజిమెంటు) రైఫిల్‌మాన్ బచ్చన్ సింగ్ రావత్ (గర్వాల్ రైఫిల్స్) లెఫ్టినెంట్ దేవ్ ప్రకాశ్ (రాజపుటానా రైఫిల్స్) లకు ప్రదానం చేయటానికి అంగీకరించారు.

'వీర్ చక్ర' పతకమును నేపా లడక్, కాంగో రంగాలలో శౌర్య సాహసములను చూపిన, కెప్టెన్ రూడాల్ఫ్ డేవిడ్ రొజారియో (సిక్ లైట్ ఇన్ ఫాంట్రీ), లెఫ్టినెంట్ యోగరాజ్ పాల్ (సిక్ రెజిమెంటు) రెండవ లెఫ్టినెంట్ వజీందర్ నాథ్‌మదన్ (మద్రాసు రెజిమెంటు సుబేదార్ బ్రిజేంద్ర చంద్రరాయ్ (రాజపుట్ రెజిమెంటు) సుబేదార్ దివాన్‌చాంద్ (లడక్ స్కౌట్సు ఇమేదార్ జతన్ సింగ్ హుస్సేన్ (గర్వాలీ రైఫిల్స్) హవల్దార్ చార్ కౌలసింగ్ తపా (బోర్డర్ రైఫిల్స్) అనంతరాం (లడక్ స్కౌట్) హవల్దార్ విసాదాగర్ సింగ్ (రాజపుట్ రెజిమెంటు) లాన్స్ నాయక్ పర్గార్ సింగ్ (గ్రెనేడియర్స్) జగ్‌పాల్ సింగ్ (రాజపుట్ రెజిమెంటు) నాయక్ త్రిలోక్ సింగ్ నెగి (గర్వాల్ రైఫిల్స్) రైఫిల్‌మాన్ జగదీష్ సింగ్ (రాజపుటానా రైఫిల్స్) సురం ఛాంద్ (పంజాబ్ రెజిమెంటు) రైఫిల్ మాన్ గోపాల్ సింగ్ గుసేన్ (గర్వాల్ రైఫిల్స్).

అశోకచక్ర శౌర్యపతకము: నాగాలాండ్‌లో వీరోచిత సాహసం ప్రకటించిన యోధులకు ఈ బహుమతిని యిచ్చారు.

బహుమానం పొందినవారు: లెఫ్టినెంటు నాయక్ సాల్ బహదూర్ లించు 15, అస్సాం రైఫిల్స్, కానర్ తిలక్ మాన్ వటక్, 15 అస్సాం రైఫిల్స్.

గత సంవత్సరం అక్టోబర్ 9 వ తేదీ నాడు, పంజాబు రెజిమెంటుకు చెందిన నాయక్ జైసింగ్‌ను, ఆయన ప్లాటూన్‌తోపాటు న్యాంకసు నదివద్దకు పంపారు. మరుసటి దినం వేకువ సమయంలో యీ స్థావరానికి సమీపంలో, 500 మంది చైనా సైనికులు కేంద్రీకృతమై ఆ స్థావరంపైన తుపాకులను, శతఘ్నులను పేల్చారు. పరిమిత మాత్రమైన మందుగుండు సామగ్రితో నాయక్ జైసింగ్ ఆయన సహచరులు, శత్రువులను ధైర్య పరాక్రమములతో త్రిప్పికొట్టారు. ఈ సంఘటనలో అనేక మంది మరణించారు

ఆ నాడే చైనా సైనిక దళాలు నలుముఖాల నుండి దాడిజరిపినాయి.

శ్రీనాయక్ జైసింగ్ యీదాడిని కూడా పరాక్రమంతో ప్రతిఘటించాడు శత్రుదళాలకు మందు సామగ్రి కొంత ఏర్పడింది. గనుకనే వారు తిరోగమనం చేశారు. కాని శత్రువులు శ్రీ నాయక్ జైసింగ్ మెషీన్‌గన్‌లు పేల్చారు. ఆయన తీవ్రంగా గాయపడినప్పటికి తన సావరాన్ని వీడలేదు. శత్రువులు ఆయన వైపు గురిపెట్టి మరతుపాకిని మరియొక సారి పేల్చారు. తుపాకిగుండు ఆయన రమ్సునకు తగిలి వెంటనే మరణించారు

ఫోరెన్సిక్ మెడిసిన్ పట్ల అధిక శ్రద్ధ

వైద్య విద్యార్థులకు శ్రీ చంద్రారెడ్డి ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 2

పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయితో సహా వైద్య కళాశాలలలో న్యాయశాస్త్రానికి సంబంధించిన వైద్య విధానం బోధనపట్ల ఇతోధిక శ్రద్ధ వహించాలని న్యాయశాస్త్రానికి సంబంధించిన వైద్య విధానం అంశంపై నేడు ఇక్కడ జరిగిన చర్చగోష్ఠిలో పలువురు వక్తలు పేర్కొనారు.

ఈ సమావేశానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

శవపరీక్షలు, దర్యాప్తునకు సంబంధించిన విషయాలలో ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతి దేశమంతటా ఒకే విధంగా [illegible] ఈ పద్ధతిని సమన్వయ పరచాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ జనరల్ మేజర్ కె. యన్. రావు అన్నారు.

న్యాయ శాస్త్రానికి సంబంధించిన వైద్య విద్యను వైద్య కళాశాల విద్యార్థులకు మొదటి నుండి బోధించాలని ఆయన సూచించారు

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ జస్టిస్ రెడ్డి మాట్లాడుతూ, క్రిమినల్ కేసులలో వాదించే న్యాయ వాదులలో చాలా మందికి న్యాయ శాస్త్రానికి సంబంధించిన వైద్య విధానం గురించి బాగా తెలియదనీ తెలుసుకోవడానికి కూడా యత్నించరనీ అన్నారు. ఈ సందర్భంలో నిపుణులను తర్ఫీదు చేసే విషయం పరిశీలించాలని ఆయన సూచించారు.

న్యాయ శాస్త్రానికి సంబంధించిన వైద్య విద్య ప్రాముఖ్యత గురించి బొంబాయి విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ హెచ్. యస్. మెహతా కర్నాటక విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ కె. సి జాకబ్, మద్రాసు పక్షాన్నత్వంలో రసాయనిక పరిశోధకుడు డాక్టర్ ఎ. ఆర్. సత్యరాజన్, మహారాష్ట్ర ప్రభుత్వ రసాయని క పరిశోధకుడు డాక్టర్ హెచ్. యస్. మహాల్ వివరించారు.

న్యాయ శాస్త్రానికి సంబంధించిన వైద్య విద్య శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధ్యక్షుడు శ్రీ చంద్రారెడ్డి సూచించారు.

సభా ప్రారంభంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జగన్ మోహన్ రెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

డాక్టర్ ధర్మారెడ్డి వందనసమర్పణ చేసారు.

జూన్‌లో 83 విదేశ మారక నిబంధనల ఉల్లంఘనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

1968 జూన్ నెలలో 86 విదేశ మారక ఉల్లంఘనల కేసులు తీర్పుచెప్పబడి మొత్తం రూ. 1,22 850 జుల్మానా విధించబడింది.

జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టర్ జనరల్

జనరల్ పళానియా పదవీస్వీకారం

న్యూఢిల్లీ ఆగస్టు 2

జాతీయ క్రమశిక్షణ పథకం డైరెక్టర్ జనరల్‌గా మేజర్ జనరల్ ఎ ఎస్ పళానియా భారత ప్రభుత్వ విద్యా సలహాదారుడు శ్రీ ప్రేమ్ కృపాల్ నుంచి విధి అధికారం స్వీకరించారు. కీర్తిశేషు జనరల్ భాస్కర్ 1968 మే 28వ మరణించిన తర్వాత శ్రీ ప్రేమ్‌కృపాల్ శాశ్వతంగా అధికారం స్వీకరించారు

మేజర్ జనరల్ పళానియా 27 సంవత్సరాలకు పైగా సైన్యంలో ఘనంగా సేవ చేశారు. ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో మిలిటరీ క్రాస్‌ను, కాశ్మీర్ లోయలో "మహావీర్ చక్ర"ను ఈ యన పొందారు.

మాస్కో ఒప్పందం అగ్రరాజ్యత్రయం దుర్మదాంధతట

పెకింగ్ పీపుల్ డెయిలీ దుర్భాషలు

టోక్యో, ఆగస్టు 2 (ఎ పి)

అణ్వస్త్ర పరిమితుల పాక్షిక నిషేధ ఒప్పందాన్ని ఇతర దేశాలపై రుద్దాలని అమెరికా, బ్రిటన్, రష్యాయత్నించడం "దుర్మదాంధత" అని పెకింగ్ పీపుల్స్ డెయిలీ నేడు దూషించింది.

అణ్వస్త్రబలం లేని రాజ్యాలు తమకు బానిసలై పట్టుగా అగ్ర రాజ్యత్రయం పరిగణిస్తున్నదని ఈ పత్రిక సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

మాస్కో ఒప్పందంపై తీవ్ర ప్రచారోద్యమాన్ని కొనసాగిస్తూ ఆ పత్రిక ఇంకా యీలా వ్యాఖ్యానించింది.—

"ఇతర రాజ్యాలతో ప్రమేయం లేకుండా మాస్కోలో తెరవెనుక గూడుపుఠాణీ జరిపి ఈ మూడు రాజ్యాలు ఒప్పందం కుదుర్చుకోవడం న్యాయమైనట్టుగా వాషింగ్టన్‌లోని పెత్తందారులు భావిస్తున్నారు. ఇక అణ్వస్త్ర బలంలేని రాజ్యాలు చేయవలసిందల్లా ఆ ఒప్పందాన్ని ఆమోదించడమేనట 'కాదు' అనే పదమే లేదట. ఏమి అంచనాలు? ఏమి దుర్మదాంధత.

పరో రెండు మూడు రాజ్యాలు యథేచ్ఛగా తమ అణ్వస్త్రాలను పేరిస్తూ ప్రపంచమంతటిపై తాము అణ్వస్త్రాధిపత్యులైనట్టుగా పెత్తనం చెలాయిస్తూ, మిగిలిన రాజ్యాలు తమ ముందు పాగిలబడి బానిసలుగా ఆదేశాలు శిరసావహించాలనే ఈ ధోరణి సహించరానిది". మాస్కో ఒప్పందం పట్ల దానిని కుదుర్చుకొన్న వారిపట్ల ద్వేషాన్ని వెలిగక్కి ఈ సంపాదకీయ వ్యాఖ్య (కెప్లిన్ నాయకులు "ఉన్మత్తులు పెనురక్కసులు" అని వర్ణించింది రష్యాను పేరు పెట్టి పేర్కొనకపోయినప్పటికీ, పెకింగ్ రక్కసులని వర్ణిస్తున్నది కృశ్చేవ్, ఆయన అనుచరులే వేరే నిస్సంశయం.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ స్థాయీసంఘ సమావేశం

కొత్త ఆసుపత్రుల నిర్మాణానికి రు. 2. 40 కోటు మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ స్థాయీ సంఘం యిక్కడ సమావేశమై ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం నిర్వహణను గురించిన వివిధ అంశాలను చర్చించింది.

ఈసంఘం ఆసుపత్రులూ, డిస్పెన్సరీల నిర్మాణానికి దాదాపు రూ 240 లక్షలు మంజూరుచేసింది. అహమదాబాదులో 200 మంచాలుగల తయ ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించిన దాదాపు రూ 40 లక్షలు కూడా పైమొత్తంలో చేరి వుంది

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరయ్యే నాటికి యీ సంస్థ ఆసుపత్రులలో మంచాల సంఖ్య దాదాపు 5 వేలకు పెరుగుతుందనీ అంచనా ఇప్పుడు యీ పథకం క్రింద ఏర్పాటయిన ఆసుపత్రులలో మంచాల సంఖ్య దాదాపు 3760.

దేశంలో పలు ప్రాంతాలలో ఆసుపత్రులూ, డిస్పెన్సరీల నిర్మాణానికి యీ సంస్థ యింతవరకూ దాదాపు రూ. 18 కోట్లు మంజూరుచేసింది.

83 లక్షల మందికి లాభాలు

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం 14 రాష్ట్రాలలో అమలుతో వుంది. 164 కేంద్రాలలో పనిచేస్తున్న జనాభా 23 4 లక్షల మందికి యీ పథకం క్రింద లాభం చేకూరుతోంది.

ఈ పథకం క్రింద వైద్య సౌకర్యాలు పొందుతున్న వారిసంఖ్య (కార్మికుల కుటుంబ సభ్యులతో సహా) దాదాపు 83 లక్షలు

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరు నాటికి సుమారు 100 లక్షల మందికి వైద్య సహాయం సౌకర్యం కల్పించాలని యీ సంస్థ ఆశిస్తోంది.

రాకెట్ల అభ్యాస ప్రయోగాలు వాయిదా

హైదరాబాద్, ఆగస్టు 2

1968 ఆగస్టు 2 వ తేదీన జరగాల్సిన రాకెట్ల ప్రయోగ అభ్యాసాన్ని అనివార్య కారణాలవల్ల అదే నెలలో 9 వ తేదీకి వాయిదా వేయడం జరిగింది.

రాష్ట్రపతి నిలయం వార్తలు

రాష్ట్రపతినిలయం, బొలారం, ఆగస్టు 2 (పి టి ఐ)

రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ నేడు ఉదయం యాదగిరిగుట్టను సందర్శించారు. మధ్యాహ్నం ఆయన తన నివాసంలో ఈక్రిందివారిని కలుసుకొన్నారు:

మైసూరు ముఖ్యమంత్రి ఎస్. నిజలింగప్ప, న్యాయ మూర్తి శ్రీ ఎస్. డి. కృష్ణారావు శ్రీ మతి యశోదారెడ్డి ఆమె కుటుంబసభ్యులు, శ్రీ ఎస్. వి. జగన్నాథం, కొండా లక్ష్మణ్, శ్రీమతి రాజమణిదేవి, శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి శ్రీ వి శ్రీనివాసాచారి దంపతులు శ్రీ మహ్మద్ మీర్జా, శ్రీ హాబీబుల్లాఖాన్ ఖోఖార్, శ్రీమతి కల్వారీ సింగ్ ఆమె కుటుంబ సభ్యులు

సాయంత్రం రాష్ట్రపతి ఈ క్రింది వారిని కలుసుకొన్నారు.

శ్రీ వి. ఆర్. భగత్, హైదరాబాదు లయన్స్ క్లబ్బు అధ్యక్షుడు సభ్యులు, యాత్రాపాల్ పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అనంతరం రాష్ట్రపతి హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన ప్రార్థన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ మరిరెండేళ్ళలో ఉత్పత్తి ప్రారంభించే అవకాశం

కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 2 (పి.టి.ఐ.)

ఇప్పటి స్థాయిలోనే నిర్మాణాన్ని సాగించే పక్షంలో 1965 సంవత్సరాంతానికో లేక, 1966 సంవత్సరారంభంలోనో రామచంద్రపురం భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం కాగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసన మండలిలో ప్రకటించారు.

ఫ్యాక్టరీ నిర్మాణాన్ని చురుకుగా సాగిస్తున్నట్టు ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి వివరించారు.

ఈ ప్రాజెక్టు నిమిత్తమై తొలుత స్థల నిర్ణయం విషయంలోవ్యర్థ ఖర్చుమినహా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తాన్ని వ్యయం చేయలేదని ముఖ్యమంత్రి వివరించారు. అయితే ఫ్యాక్టరీ నిర్మాణం నిమిత్తం సేకరించినస్థలానికి పరిహారంగా 1962–63 సంవత్సరంలో 8 లక్షల రూపాయలు చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు. ఫ్యాక్టరీ నిమిత్తం 6550 ఎకరాల స్థలాన్ని సేకరించడానికి 40 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు కాగలదని అంచనా.

ఫ్యాక్టరీకి నీటి సరఫరా సమకూర్చే నిమిత్తం మంజీరా ప్రాజెక్టు ప్లానును మార్పు చేయడానికిగాను పెద్దమొత్తాన్ని ఖర్చు చేయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

"క్లబ్‌లలో జూదంపై నిషేధం లేదు"

హైదరాబాద్, ఆగస్టు2(ఎ ఎన్.ఎస్)

ప్రైవేటుగృహాలు, అంచే క్లబ్‌లు మొదలైనచోట్ల జూదం ఆడకూడదని సాధారణంగా నిషేధంలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీఎన్. సంజీవరెడ్డి యిమ్మాళ రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చెప్పారు,

కౌన్సిల్‌లోని ప్రశ్నా సమయంలో శ్రీ వి.వి రామచారియిలాఅడిగారు.

రాష్ట్రంలోవున్న పట్నాలలోని అధిక ప్రాంతాలలోని క్లబ్‌లలో రమ్మి బ్రిడ్జి అనే పేరుతో జూదం ఆట జరుగుతున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

రాష్ట్రముఖ్యమంత్రిపై ప్రశ్న కు యిలా సమాధానం చెప్పారు. ఒక క్లబ్ 1305ఫసలీ ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా) జూదపు చట్టములోని మూడవశెక్షనును అనుసరించి సామాన్యజూదగృహముగా రూపొందినపుడు పై చట్టపు నిబంధనలనుసరించి క్లబ్ నిర్వహణాధికారము బాధ్యత వహించిన వారిపై నచర్యతీసుకోవచ్చును. అక్కడజూదము ఆడుతున్న వారిపై నను జూదము ఆడటానికి వచ్చిన వారిపై ననుకూడా చర్యలు తీసుకోవాలి.

రాష్ట్రముఖ్యమంత్రి పై విషయాన్ని యింకాయిలా వివరీకరించారు. సామాన్య ఆటగృహము లేకసామాన్యగృహము స్థాయికి ఒక క్లబ్ వచ్చినపుడు నేరము చేస్తున్న వారందరిపైన ప్రాసిక్యూషన్ చర్యలు తీసుకుంటారు.

రాష్ట్రంలోని వివిధ జిల్లాలోను 1961 వ సంవత్సరంలో జూదం ఆడుతున్నందుకు 693 మంది మీద కేసులు పెట్టారు. ఇందులో 693 గురిని శిక్షించారు. 1962 వ సంవత్సరంలో చార్జి చేసిన వారిసంఖ్య 1351 వీరిలో శిక్షకు గురియైన వారు 1251 ఈ సంవత్సరం యింతవరకు 699 మంది పైన నేరారోపణచేశారు. వీరిలో శిక్షితులు 511.

శ్రీమతి జ్ఞానకుమారి హెడా నేడే నగరానికి రాక

హైదరాబాదు ఆగస్టు 2

శ్రీమతి జ్ఞానకుమారి హెడా. విదేశాలలో తమ రెండవ పర్యటనను ముగించుకొని రేపు ఉదయం విమానంలో ఇక్కడకు వస్తున్నారు.

నేపాల్ దేవాలయశిల్ప పరిశీలన కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

నేపాలు ప్రభుత్వ పురావస్తు, సాంస్కృతికశాఖ, భారతప్రభుత్వ పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యం క్రింద శ్రీ కృష్ణదేవ నాయకత్వంలో 1968 మే, జూన్, నెలలలో నేపాలులో విగ్రహ శిల్ప పరిశీలనా కార్యక్రమం నిర్వహించబడింది.

ఈబృందం సభ్యులు ఖాట్మండు లోయలో పర్యటించి దేవాలయ శిల్పాన్ని గురించి, విగ్రహాలను గురించి విస్తృతమైన పరిశీలన జరిపారు. వాటి తాలూకు సుమారు 500 ఫొటోలు తీశారు.

బ్రాహ్మణ బౌద్ధమతాల విగ్రహాల శిల్పసౌందర్యం యీ బృందం సభ్యులను ముగ్ధులను చేసింది. అయిదవ,తొమ్మిదవ శతాబ్దాల మధ్యకాలపు అనేక సుందర విగ్రహాలు యీ బృందానికి కనిపించాయి, వాటిలో నైష్ణవ, శైవ విగ్రహాలూ, సూర్యదేవతల విగ్రహాలూ, పార్వతి, కాళి, చండి ప్రభృతిదేవీ విగ్రహాలూ వున్నాయి.

డాక్టర్ వార్డే మరణిస్తే ప్రతీకారానికి మిస్ గులివర్ ప్రతిజ్ఞ

లండన్, ఆగస్టు 2 (ఎ.పి.)

డాక్టర్ వార్డ్ చనిపోవడమే జరిగితే అలాంటి పరిస్థితికి కారకులైన వారిపై ప్రతీకారం తీర్చుకొనగలనని ఆయన స్నేహితురాలొకరు నేడిక్కడ ప్రతిజ్ఞ చేశారు.

డాక్టర్ వార్డ్ మృత్యువుతో పెనుగులాడుతున్నారు, ఆయన ప్రాణాన్ని కాపాడాలని డాక్టర్లు అహోరాత్రాలు నిర్విరామంగా యత్నిస్తున్నారు.

మిస్ జూలీగలివర్ అనే 20 సంవత్సరాల యువతి పత్రికా విలేఖరులతో యీలా అన్నారు.

తమ పేర్లు చర్చ కెక్కకుండా ఉండేందుకై డాక్టర్ వార్డ్ చనిపోవాలని ప్రార్థనలు చేస్తున్నవారు పెక్కుమంది ఉన్నారు.

"ఆయన చనిపోవడమే సంభవిస్తే వారందరిని నీరికి కడవకమానను"

మిస్ జూలీగలివర్ వార్డ్‌ను చూడ్డానికి ఆసుపత్రికి వెళ్ళే సరికి బంధువులు కానివారిని అనుమతించబోమని అధికారులు తెలిపేసరికి కన్నీళ్ళతో ఆమె తిరిగి వెళ్ళింది.

స్టీఫెన్ ఎంతోమందిని తన స్నేహితులని భ్రమించాడు. నిజమైన స్నేహితులెవరో ఇప్పుడాయనకు తెలిసివచ్చి ఉంటుంది.

5 వేల చదరపు మైళ్ల విస్తీర్ణ ప్రాంతంలో వినపడే విశాఖ రేడియో కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 2

విశాఖపట్టణంలో కొత్త మీడియం వేవ్ ప్రసారక యంత్రాలకి 1968ఆగస్టు 4వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుంది ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా మంత్రి, శ్రీ పి. వి. జి. రాజు విశాఖపట్టణంలో యీ కొత్త కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు. కేంద్ర సమాచార, రేడియో శాఖామంత్రి డాక్టర్ కె బెజవాడ గోపాల రెడ్డి యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ కేంద్రం ప్రసారాలను 322 6 మీటర్లు 930కిలోసైకిల్ పైచిన్నవన్నును.

విశాఖపట్టణంలో నెలకొల్పిన యీ కేంద్రానికి అకాశవాణి హైదరాబాదు కేంద్రానికి అనుబంధంగా పనిచేస్తుంది ఆంధ్రప్రదేశ్ ఈశాన్య ప్రాంతంలో సుమారు 5600 చదరపు మైళ్ళవిస్తీర్ణం వరకూ యీ కేంద్రం ప్రసారాలు వినిపిస్తాయి, రాత్రివేళలలో అనుకూల పరిస్థితులలో యీ క్రొత్త కేంద్రం ప్రసారాలు యింకా హెచ్చుదూరానికి కూడా వినిపిస్తాయి నేరుగా ఢిల్లీ నుంచి వార్తా ప్రసారాలనూ, జాతీయ కార్యక్రమాలనూ, దేశవ్యాపిత ఆసక్తికల తదితర కార్యక్రమాలనూ రిలే చేసేందుకు వీలుగా యిక్కడ ఒక శబ్దగ్రహణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు.

ఈ ప్రసారక యంత్రం విశాఖపట్టణం, అనకాపల్లి రోడ్డుపై విశాఖపట్టణానికి దాదాపు 11 మైళ్ళదూరాన యించుమించు 48 ఎకరాల విస్తీర్ణంగల అవరణలో నెలకొల్పబడింది. అదేరోడ్డుపై, ఒకమైలు యివతల శబ్దగ్రహణ కేంద్రం నెలకొల్పబడింది.

ఈ కేంద్రానికి సాధన సామగ్రులు భారత్ ఎలక్ట్రానిక్స్ ల

తెలుగులో ఇద్దరు రచయితలకు బహుమతులు

వయోజన విద్యావ్యాప్తికై కేంద్రం గ్రంథ రచన పోటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 2

వయోజన విద్యావ్యాప్తికై కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిర్వహించిన తొమ్మిదవ గ్రంథరచన పోటీలో, 36 గురికి బహుమతులు లభించినట్టు యివ్వాళ ప్రకటించారు.

ఈ దిగువ పేర్కొనిన గ్రంథముల ప్రాత ప్రతుల రచయితలకు ఒక్కొకరికి రు 600లు బహూకరణ చేస్తారు

అస్సామీస్: మాతి అరు సోన్–ఎం ఇబ్రహీం అలీ

బెంగాలి, పాత మక్కొరెర్ కుమార్ అవని భూషణ్ జోషీ సమాజ్ సెబిర్ జానకథ అబిన్ కుమార్ చక్రవర్తి జాటు పి హిందుబస్ (ప్రాతప్రతి) అమలేందుసేన్ జాకూర్ హరిదాస్ (ప్రాత ప్రతి) నిర్మల చంద్రదత్ గోరె

గుజరాతి: జీవన్ ప్రకాశ్ గో అంబిలాల్ ఎన్ జోషి నందస్వాన్ (ప్రాత ప్రతి) కన్యలాల్ గణపతిరాం జోషి చారబన్న కొలేరొమ శ్రీమతి సుభద్ర గాంధీ.

హిందీ హమారా జాన్ తరుణ్ జాయి హం ఎల్ హై. ధరంపాల్ శాస్త్రి (గాం ప్రేమ రవీంద్రనాథ్ విదేశ్ భట్టాచార్య బాబుల్ కి వాస్తి (ప్రాతప్రతి) కృష్ణ మురారిత్రిపాటి సాంబి భూమి గోపాల్ కి సరేమ్ రాంపృథ్వీకి కహాని (ప్రాత ప్రతి) కృపాశంకర్ త్రిపాటి వీర్ దర్శన్ జీవన్ ప్రకాశ్ "జీవన్" డాక్టర్ విశ్వేశ్వరయ్యకి జీవన్ కహాని (ప్రాత ప్రతి) మనోహర్ జోషి

కన్నడ: నమ్మవాడిన భితుకాలు జ్ఞానానందపాల పుష్ప బి సరదరాజు బలిగ.

మలయాళం: స్పేసిలియాక్ కులయాత్ర శ్రీమతి భాస్కర పణికర్

మరాటి: ఎయికి హో ఎయిక (ప్రాత ప్రతి) రంగనాథ్ మనోహర్ జోషి

నవేమంత్ర: (ప్రాతప్రతి)

నివేతంత్ర రాజమంగళ్

వెదేహికర్ జాలోజిని

లాజిర్వాణి: (ప్రాతప్రతి) శ్రీ మతి తారా కె. దేవాలి

ఊదూషెస్ పేట్ రమేశ్ పప్ప

మజాకిలి (ప్రాతప్రతి) శ్రీ మతి కమలాబాచెల్

ఒరియా సుభకాహిని కి దుఃఖ (ప్రాతప్రతి) కాహిటి. పృథ్విక్షిప కిమతి కె.ఎల్. మహింతి అన విభుతి భూషన్ మహంతి.

పంజాబి: గా–దా–జయ గురుచరణ్ సింగ్: తిమిళము: వాజరై కుటరువాజు కట్టి (ప్రాతప్రతి)– తంబి శ్రీనివాసన్ నీలమ–ఉనమం– ఎం. శాశి పెరుమాళ్ తెలుగు; వాడవాడల విడుతు (ప్రాత ప్రతి) ఆకళ్ళ మార్కండేయశర్మ చెలి విజన్ కథ– (ప్రాతప్రతి) వై నత్య నారాయణరావు ఉర్దూ కాయిన్ బాబ (ప్రాతప్రతి)–వారిస్ రషీద్ కిద్వాయి అటంకీ–కి–కహానీ (ప్రాతప్రతి) అబ్దుల్ రషీద్.

రాజమండ్రి బంగారు, వెండి వర్తకసంఘం వార్షికసమావేశం

రాజమండ్రి, ఆగస్టు 2

రాజమండ్రి నగరంలోని బంగారు వెండివర్తక సంఘం అరవవార్షిక సమావేశము అధ్యక్షులదే నిర్మించబడిన ధర్మశాల యొక్క 26వ వార్షికోత్సవమూ శ్రీ వెత్సా సుబ్రహ్మణ్యం అధ్యక్షతను జరిగాయి.

పేట సంపత్కుమారబాంగ్ బంగారు వ్యాపారస్తులు 50 గ్రామాల తూకము ఎక్కువగా మబ్బు తునకల కల్గివుండ కూడదనీ ఒక్కొక్కతునక 3 గ్రాములు మించకూడదు అనేనిబంధనలవల్ల కల్గుతూవుండే వ్యాపార అసౌకర్యం వివరించారు. రాష్ట్రప్రభుత్వం అమ్మకంపన్ను శాఖ అధికారుల కిస్తూవున్న అసాధారణ అధికారాలు చాలప్రమాదకరమన్నారు సర్వశ్రీ మామిడి వెంకటాపు ముద్రగడ సూర్యరావు, అల్లుభాస్కరరావు అల్లువెంకయ్యకు దువూడిముత్యం వక్కలంక నరసింహమూర్తి మొదటినుంచీ యీ వ్యాపారానికి అలవాటు పడి యుండుట వల్ల యిప్పుడు క్రొత్తగా మరొక వ్యక్తి చేయలేకుండా యీ వ్యాపారాన్ని అంటిపెటుకుని వున్నామేగాని యిప్పుడేవ్యాపారం లాభదాయకంగా లేదు నిరిగదా చాల బాధలతో కూడి వున్నదని వివరించారు.

సంఘం కార్యదర్శి శ్రీ కుడువూడి ముత్యం ధర్మశాల పాలక మండలి కార్యదర్శి శ్రీ కళిరెడ్డి సోమరాజు గారలు తమతమ వారికి నివేదికలు చదివి సమర్పించారు ధర్మశాలకు నిల్వయున్నరు 6000 తోనూ మేడదమీ పెద్ద హాలు నిర్మించ దలచామన్నారు.

రానున్న సంవత్సరంనకు యీ క్రింది వారితో నూతన పాలక మండలి ఎన్నికైనారు.

బంగారు వెండి వర్తక సంఘం అధ్యక్షులు శ్రీ మామిడి వెంకటరాజు. ఉపాధ్యక్షులు శ్రీ గంటూరి రాజు కార్యదర్శి శ్రీ కుడువూడి ముత్యం సహాయ కార్యదర్శి శ్రీ ముద్రగడ సూర్యారావు గార్లు

ధర్మశాల పాలక మండలి అధ్యక్షులు సేట్ మురళీధర్ రాంగోపాల్ ఉపాధ్యక్షులు: శ్రీ కాశెల్లి వీరవెంకటామయ్య కార్యదర్శి శ్రీ కళిరెడ్డి సోమరావు సహాయ కార్యదర్శి శ్రీ అల్లు భాస్కరరావుగార్లు.

సికిందరాబాద్ ఆర్ట్స్ సైన్సు కళాశాల విద్యార్థి సంఘం ఎన్నికలు

సికింద్రాబాద్, ఆగస్టు 2

ఈ క్రిందివారు సికిందరాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల విద్యార్థి సంఘానికి కార్యవర్గ సభ్యులుగా యెన్నికయ్యారు,

అధ్యక్షులు. ఎస్. ఆర్. ఫాడ్కే (అధ్యక్షులు). ఉస్మాన్ (ఉపాధ్యక్షులు) టి ఆంజనేయులు (ప్రధాన కార్యదర్శి) వై. లక్ష్మణరావు, (సహాయ కార్యదర్శి) కుమారి రాధాభోసే (కోశాధికారిణి). కుమారి శాయజా, కుమారి మాలిని స్వామి (మహిళా ప్రతినిధులు).

చక్కరాళ్ల పంచాయతీ అధ్యక్షునికి ఖైదుశిక్ష

(ఆంధ్రభూమి విలేకరి)

పత్తికొండ, ఆగస్టు 2

జూలై 29వ తేదీన పత్తికొండ మేజస్ట్రేట్ శ్రీ టి. రామదాసు చక్కరాళ్ళ గ్రామ పంచాయతి అధ్యక్షుడు శ్రీ వి మాణిక్యరెడ్డిని భారత శిక్షాస్మృతి 1860 సెక్షన్ ప్రకారం రెండువారాల కఠినశిక్ష. 200 రూపాయల జరిమానా విధించారు జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు వారాలు కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

మార్చి 4వ తేదీ ఉదయం 9 గంటల సమయంలో చక్కరాళ్ళ గ్రామకరణం శ్రీ పాచ్. వంపాతిరావు భూమిశిస్తు తగ్గారిదురుణములకు సంబంధించిన డిమాండు నోటీసులను నిందితుని యింటి తలుపులకు అంటిస్తుండగా ఆయనను కొట్టాడనే నేరాన్ని ప్రాసిక్యూషన్ వారు శ్రీ మాణిక్యరెడ్డిపై ఆరోపించారు.

మే జస్ట్రేట్ విచారణ జరిపి శ్రీ మాణిక్యరెడ్డికి పై శిక్ష విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. వెంకట రమణి ప్రాసిక్యూషన్ తరపున అల్తాఫ్ అహమ్మద్, పాచ్ వి. రామమూర్తి ముద్దాయి తరపున వాదించారు.

రష్యాలో రోజుకు 9 వేల శిశువుల జననం

మాస్కో ఆగస్టు 2 (టాస్)

సోవియట్ దేశంలో ప్రతినిముషానికి 6గురు శిశువులు జన్మిస్తున్నారు అంటే రోజుకు దాదాపు 9000మంది జన్మిస్తున్నారు.

ఈ ఏడాది తొలి ఆరు మాసాలలో సోవియట్ దేశ జనాభా 17 లక్షలు పెరిగింది జూలై 1వ తేదీనాటికి సోవియట్ దేశపు జనాభా 228కోట్ల 50 లక్షలని కేంద్రస్టాటిస్టికల్ బోర్డు ప్రకటించింది

సోవియట్ దేశంలో ప్రతి ఏటా దాదాపు 50 లక్షలమంది పిల్లలు జన్మిస్తున్నారు. జనవరి నెలలో 10 శాతం మార్చి ఏప్రిల్ మే నెలలో యీ సంఖ్య 95 నుండి 85 శాతం వుంది డిశంబరు నెలలో 7 శాతం అంతకు తక్కువగానూ జన్మిస్తున్నారు.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1962లో ప్రతి వదివేల జనాభాకూ 238 మంది శిశువులు జన్మించారు సోవియట్ దేశంలో యీ సంఖ్య 225

మాస్కోలో 66 వేల కొత్త ఇళ్ళు నిర్మాణం

మాస్కో, ఆగస్టు 2

1963 సంవత్సరాంతానికి మాస్కో నగరంలో 66000 కొత్త ఫ్లాట్స్ (ఇళ్లు) 40 పాఠశాలలు. 11 ఆస్పత్రులు, 15 పోలీస్ స్టేషన్లు, 93 శిశు పోషణాలయాలు 7 డైస్క్లీనింగ్ పావులూ, లాండ్రిలు నిర్మించ జడతాయి.

మెదక్ జిల్లాలో ఏకగ్రీవంగా ఏ.ఆర్.ఓల నియామకం

హైదరాబాద్, ఆగస్టు 2

మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గం సమావేశం నేడు ఇక్కడ న్యూ యం.యల్ ఏ క్వార్టర్స్‌లో జరిగిందని డి.సి.సి ప్రధాన కార్యదర్శి శ్రీ వెంకట నరసింహారావు తెలియజేశారు. సమావేశానికి శ్రీ యస్. లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.

డి. ఆర్. ఓ శ్రీ సూర్యనారాయణ జోషికూడా సమావేశంలో పాల్గొన్నారు.

పి.సి.సి నియోజక వర్గాలకు మొత్తం 11 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ల పట్టికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆమనగల్లు గ్రంథాలయ సమావేశం

ఆమనగల్లు, ఆగస్టు 2

జూలై 28వ తేదీ సాయంత్రం 7 గంటలకు ఆమనగల్లు జవహర్ ఆంధ్ర గ్రంథాలయ ఆధ్వర్యంలో పురప్రముఖుల సమావేశం జరిగింది. శ్రీ యాదగిరిశర్మ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మహబూబ్ నగర్ రాష్ట్రీయ స్వయం సేవక సంఘం జిల్లా నిర్వాహకుడు శ్రీ వెంకటరమణయ్య యోగాభ్యాసములు మానవుని ఆరోగ్య రక్షణకు యే విధంగా ఉపయోగపడతాయో వివరించారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యజ్ఞనారాయణశర్మ ప్రసంగిస్తూ దేశభక్తి, దైవభక్తి మానవునికి అత్యావసరములన్నారు.

శ్రీ యాదగిరిశర్మ ప్రసంగిస్తూ గ్రంథాలయ పునరుద్ధరణకు పాలకవర్గం వారు పురప్రముఖులు తీసుకోవలసిన చర్యలను వివరించారు.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ పి. పాచ్. రామకృష్ణయ్య వందన సమర్పణతో సమావేశం పూర్తయింది.

నల్లగొండ జిల్లాలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం

నల్లగొండ, ఆగస్టు 2 (ఎ.ఎన్ ఎస్)

గ్రామీణ ప్రాంతాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి వ్యాప్తి కలిగించటానికి, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రతన్‌సింగ్, సంచార వర్క్షిల్ యూనిట్. మోదుకూరి పంచాయతీలోని శీతారాంపూర్, అనంతారం, చాచార్. గ్రామాలలో శస్త్రచికిత్సలు చేశారు. ముప్పైఒక్కరు యిలా శస్త్ర చికిత్సలు చేయించుకున్నారు.

మోదుకూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి గ్రామస్తులు కుటుంబ నియంత్రణాన్ని అమలుపరుస్తున్నందుకు వారిని అభినందించారు

అవినీతి నేరంపై సబ్ ఇనస్పెక్టరుకు శిక్ష

హైదరాబాదు, ఆగస్టు 2

మెదక్ జిల్లా సిద్దిపేట పట్టణంలో సబ్ ఇన్స్పెక్టరుగాఉన్న శ్రీ కె పాండురంగారావును హైదరాబాదు రేంజి అవినీతి నిరోధక బ్యూరో అధికారి పటుకొని పోలీసులకు అప్పగించారు, మెటుపల్లి నివాసి శ్రీ కొరితివాడ సాంబయ్య (రామచంద్రం కుమారుడు) నుంచి 1962 మే 1వ తేదీన రు. 75 లను లంచం తీసుకుంటూ ఉండగా ఆ సబ్ ఇన్స్పెక్టరును అరెస్టు చేయడం జరిగింది శ్రీ సాంబయ్యకు ఒక దొమ్మి కేసుతో సంబంధం వుంది

సంగారెడ్డిలోని సెషన్స్‌జడ్జి (అవినీతి కేసుల స్పెషల్ జడ్జి) 1963 జూలై 29వ తేదీన యీ కేసును విచారించి నిందితునికి అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 5(డి) క్రింద ఒక సంవత్సరం కఠినశిక్ష విధించారు.

కథక్ నృత్యంలో మంచి పాండిత్యం కల కుమారి ఎ కె మంజులా చెల్వరాజ్ జూలై 30వ తేదీనాడు రాష్ట్రపతి నిలయంలో నవాబ్ మెహదీ నవాబ్‌జంగ్ గృహంలో నృత్యప్రదర్శన మిచ్చినది.

నిడుబ్రోలు హయ్యర్ సెకండరీ స్కూలులో పిష్టు పద్ధతికి స్వస్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నిడుబ్రోలు, ఆగస్టు 2

స్థానిక జిల్లాపరిషత్ హైయ్యర్ సెకండరీ స్కూలుకు చెందిన క్రింది తరగతులలో 5 సెక్షన్లను గ్రామంలోని ఎలిమెంటరీస్కూలుకు మొన్న సాయంకాలం మార్చటంతో, గత పుష్కరం పై నుండి ఈ స్కూలులో అమలు జరుపబడుతున్న 'పిష్టు' పద్ధతికి స్వస్తి చెప్పబడింది.

జిల్లాపరిషత్ ఆధీనంలోని సెకండరీ స్కూళ్ళలో ఈ స్కూలు చాలా పెద్దది విద్యార్థుల సంఖ్యతోపాటు వసతి సౌకర్యాలు గనికాకుండావల్ల ఇక్కడప్రస్తుతపద్ధతి అమలుజరుపబడినది. ప్రయోగరీత్యా విషయకంగానూ ఈ పద్ధతి మంచిదేకాదని పెరెంట్లు గత కొలది సంవత్సరాలనుండి చేస్తూ వచ్చిన ఆందోళన ఫలితంగానూ. శ్రీ పి. వి. పున్నయ్య చౌదరి. శ్రీ గోనె సేని రామకృష్ణగార్లు కృషివలనానూ ఈ పిష్టుపద్ధతి రద్దుచేయబడింది.

ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు వచ్చిన జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణగారు హైస్కూలు వారు చేసిన విందులో మాట్లాడుతూ యిలా అన్నారు: "ఈ పట్టణంలోని పెద్దలు, ప్రముఖులు 10వేలు విరాళం యిచ్చి యెడుల లోగడ పునాదిరాయి వేయబడిన భవన నిర్మాణానికి జిల్లా పరిషత్ పూనుకొంటుంది ఆ పనికి వసతి కొరత చాల తగ్గుతుంది. పొన్నూరులోని బాలికా మాధ్యమిక పాఠశాలను హైస్కూలుగాచేసి మిడిల్ క్లాస్ వరకు బాల బాలికలకు సహవిద్య గరపేందుకు సంకల్పించినాము. పొన్నూరు రహదారి బంగళా, దానికి చెందిన 8 ఎకరముల పైచిలుకు స్థలాన్ని ఈస్కూలు నిమిత్తం పరిషత్తు స్వాధీనం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరియున్నాము ప్రభుత్వం అనుమతిని త్వరలో సంపాదించేందుకు మీరు కృషిచేయాలి బంగళా స్వాధీనమైనవెంటనే. ఇప్పుడున్న 15వేల రూపాయిలకు తోడు మరొక 10 వేలు విరాళాలు సేకరించబడితే వెంటనేవచ్చుట మరొక భవనం నిర్మించి, హైస్కూలు నేర్పాటు చేయవచ్చును. లోగా 15వేలు విరాళమిచ్చిన శ్రీ అలపాటి సుబ్బారాయుడుగారే. మిగతా 10వేలు యిస్తే ఆభవనమునకు ఆయన పేరుపెట్టగలము. ఇందుకు ఇంట పట్టణముల ప్రజలు, ప్రముఖులు కృషి చేయాలని కోరుతున్నాను" సమావేశమునకు పుర ప్రముఖులు పెద్దలు చాలమంది విచ్చేశారు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, ఆగస్టు 2

కార్మిక, రవాణా శాఖల మంత్రి శ్రీ వి వి గురుమూర్తి ఆగస్టు 5వ తేదీన ఉదయం 8 గంటలకు పిడుగురాళ్లకు బయలుదేరి వెళ్తారు బాపట్ల, గుంటూరు నాగార్జునసాగర్ లను సందర్శించిన అనంతరం ఆగస్టు 6వ తేదీ రాత్రికి హైదరాబాదు చేరుకుంటారు.

ధర్మాదాయశాఖా మంత్రి శ్రీమతి టి ఎన్. సదాలక్ష్మి ఆగస్టు 4వ తేదీ ఉదయము 6గంటలకు విజయవాడకు బయలుదేరి వెళ్తారు. అక్కడినుండి గుంటూరు వెళ్లి పట్టాభిపురంలోని సత్యనారాయణ స్వామి దేవాలయ జయంతి ఉత్సవాలలో పాల్గొంటారు మర్నాడు మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

ఖమ్మం రికాబ్ బజార్ హైస్కూల్ విద్యార్థి సంఘ సాహితీ శాఖ

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం ఆగస్టు 2

ఖమ్మంలోని రికాబ్ బజార్ హైస్కూలు విద్యార్థి సంఘ సాహితీశాఖకు శ్రీ మునిమాణిక్యం నరసింహారావు గత నెల 26న పాల్గొంటోత్సవం చేస్తూ ఉపాధ్యాయవృత్తి గౌరవ ప్రదమైనప్పటికి ఈ రోజులలో ఉపాధ్యాయుడు అర్థికంగా సమాజంలో అడుగున పడి ఉన్నాడన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు ఉపాధ్యాయునికి ముడుతున్న [illegible] ప్రభుత్వానికి చెందిన మోటారుడైవరు తిసుకోబడుతున్న జీతంకన్నా చాలా తక్కువగా ఉన్నదన్నారాయన.

ముక్కు పచ్చలారని పసిపిల్లలకు విద్యాబుద్ధులు గరపివారిని తిట్టి దిద్దగల ఉపాధ్యాయుని ఆర్థిక ఇబ్బందుల కారణంచే తప్పించ వలసిన అవసరమెంతైనా వున్నదన్నారు. నేడు పెక్కుమంది విద్యార్థులు ప్రవర్తన సక్రమంగా లేదని. విద్యాబోధన పద్ధతులలో నూర్పువచ్చిన పద్ధతికి విద్యార్థులలో తలెత్తిన ఈ లోపం సర్దుబాటుకాలేదని శ్రీ మునిమాణిక్యం చెప్పారు. భావలో నిపాతులు కావడానికి చిన్న తరగతులలో ఉన్న ప్రతి విద్యార్థులు విద్యను, కంఠస్థం చేయవలసిన అవసరమెంతైనా వున్నదన్నారు ప్రతి విద్యార్థి ఆంగ్లంలో ఒక వంక్తిని. వ్యాకరణములోని ఒక సూత్రాన్ని ఒక పద్యాన్ని రోజూ విడువకుండా మననం చేస్తూ వాటిని గుర్తులో పెట్టుకోవడంవలన జరిగితే పెద్ద చదువులు చదివే సమయంలో అది ఎంతగానో ఆ విద్యార్థులకు ఉపయోగపడ గలదన్నారాయన స్కూలు అసిస్టెంట్ శ్రీ కామేశ్వరరావు శ్రీ మునిమాణిక్యం నరసింహారావును సభికులకు పరిచయం చేసారు విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ రహీం సభకు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ రమణయ్య వందన సమర్పణ చేసారు

"ఆఫ్రికా"పై ప్రసంగం

హైదరాబాద్, ఆగస్టు 2

ఆగస్టు 6వ తేదీ సాయంత్రం 6 గంటలకు హిమాయత్‌నగర్ పురుషులాల్ కు యెదురుగావున్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్సు భవనం ఆవరణలో రాజా కె రామేశ్వరరావు "ఆఫ్రికా" మీద ప్రసంగిస్తారు ఆసియన్ స్టడీస్ ఇన్స్టిట్యూట్ వారు యీ సమావేశాన్ని యేర్పాటు చేసారు. ఈ సంస్థ అధ్యక్షులైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ వి. వి జి. రాజు యీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

పరకాలహైస్కూలు విద్యార్థిసంఘప్రారంభోత్సవం

పరకాల, ఆగస్టు 2 (స్వ వి.)

పరకాలలోని జిల్లాపరిషత్తు హైస్కూలు నూతన విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం గతనెల 31న స్కూలు ఆడిటోరియంలో శ్రీ కె. కేశవరెడ్డి మాజీ ఎం ఎల్ ఏ అధ్యక్షతన జరిగింది. శ్రీ కేశవరెడ్డి విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేశారు.

భారీయెత్తున సహకార వ్యవసాయ ప్రచారం

గుంటూరుజిల్లాలో ప్రయోగాత్మక కేంద్రం స్థాపనకు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 2 (ఎ ఎన్.ఎస్)

రైతులే స్వయంగా సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేసుకొనేందుకు వీలుగా సహకార వ్యవసాయంపై రైతులను బోధించడం గూడా సహకార వ్యవసాయఅభివృద్ధి పథకంలో భాగంగా యేర్పాటు చేసారు.

సహకార వ్యవసాయంలో నమూనా ప్రయోగాన్ని జరపటానికి రాష్ట్ర ప్రభుత్వ వారు గుంటూరు జిల్లాను ఎన్నిక చేసారు.

సహకార వ్యవసాయంవల్ల కలిగే లాభాలను వివరించి వ్యవసాయదారులకు నచ్చచెప్పేందుకు, నరసరావుపేట సహకార సంఘాల డెప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ వి సత్యనారాయణ కృషిచేసి విజయం సాధించారు.

కీ శే పి. వి. కె. చౌదరి హాలంలో ఆయన సహకార వ్యవసాయ సంఘాలను నిర్వహించారు ఈ హాలాన్ని 20 యేళ్ళ దీర్ఘకాలిక కౌలుకు తీసుకున్నారు

సహకారసంఘాల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ ఎం. ఎస్. హనుమంతరావు వ్యవసాయసంఘాల పరిస్థితులను అధ్యయనం చేసి, వాటిని అభివృద్ధిపరచేందుకు అవకాశాలను పరిశీలించేందుకు నరసరావుపేటను సందర్శించారు

ఆయన నరసరావుపేట సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రార్‌తో విసుకొండ తాలూకా గణేశపాలెంలో సహకార వ్యవసాయ సంఘాలను సందర్శించారు అక్కడి హాలాలను వ్యవసాయానికి వుపయోగపడేటట్లు చేసి సహకార సంఘాలు విజయవంతంగా పనిచేసేటట్లు చేసే అవకాశాలను ఆయన పరిశీలించారు ఆయన సహకార సంఘాల సభ్యులతోనూ విసుకొండ బిడిఓలతోనూ ఈ పూరు పంచాయతి సమితి బాకుల సభ్యులతోనూ చర్చలుచేసారు

అక్కడి హాలాలలో 45 ఎకరాల విస్తీర్ణంలో వున్న ఒక చెరువు శిథిలావస్థలోవున్నది దానిని వెంటనే బాగుచేయించాల్సిన అవసరం వుంది, అచెరువు సహకారసంఘాలకు చెందిన 100 ఎకరాలభూమిని మాగాణిపంటలు పండించేందుకు వుపయోగపడుతుంది.

అక్కడకు దగ్గరగవున్న కందులూరు నదిలోని నీటిని తరలించి వ్యవసాయానికి వుపయోగపడేటట్లు చెయ్యవచ్చు కొన్న పంపులను యేర్పాటు చేసేవిషయాన్ని బావులను తవ్వించే విషయాన్ని చెరువును వెంటనే బాగుచేయించే విషయాలను సహకారసంఘాల జాయింట్ రిజిస్ట్రార్ వర్గీంచారు. విసుకొండ బిడిఓ త్వరలో తగుచర్యలు తీసుకొంటానని హామీయిచ్చారు.

శ్రీ ఎం.ఎస్. హనుమంతరావు నరసరావుపేట [illegible] కాలేజి ప్రణాళికా గోష్ఠిలో ప్రసంగించారు. సహకార వ్యవసాయాన్ని గురించి ఆయన ప్రసంగించారు.

ఆయన తన ప్రసంగంలో ప్రస్తుతం ఇండియాలో వ్యవసాయ పరిస్థితులను వ్యవసాయాభివృద్ధిలో సహకారం ప్రాముఖ్యాన్ని దేశంలో ఆహారధాన్యాల కొరత తీరడంలో సహకార వ్యవసాయ ప్రాముఖ్యాన్ని వివరించారు.

విద్యార్థులు లెక్చరర్లు విజయవంతంగా నిర్వహిస్తున్న సహకార వ్యవసాయ సంఘాలను సందర్శించాలని ఆయన అభ్యర్థించారు. అందువల్ల వారు సహకార సంఘాలలో పనిని అర్థంచేసుకోగలరని ఆయన వివరించారు.

నదీజలాల వివాదాన్ని తిరగతోడడం సోష్టానికి తీరని అన్యాయం

శ్రీ వావిలాల వ్యాఖ్య

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదంలో కేంద్రప్రభుత్వ తీర్పుపై పునఃపరిశీలన జరపడానికి ప్రధానినెహ్రూ కేంద్రఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖమంత్రి డాక్టర్ కె యల్. రావు నిశ్చయించారన్న వార్తపట శాసనసభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఆశ్చర్యం ప్రకటించారు.

శ్రీశైలం పోచంపాడు ప్రాజెక్టులపై పని ప్రారంభమైన సమయంలో ఇట్టి నిర్ణయం జరగడంవల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రాణతుల్యమైన పై రెండు ప్రాజెక్టుల నిర్మాణం కుంటువడగలదని శ్రీ గోపాలకృష్ణయ్య నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తమ కోరికలకు అనుగుణంగా లేనప్పటికీ అంతర్ రాష్ట్రీయ సామరస్యదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ ఈ తీర్పును అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.

శ్రీశైలం,పోచంపాడు ప్రాజెక్టులకు శ్రీ నెహ్రూ ఇటీవల శంకుస్థాపన జరిపిన సందర్భంలో కేంద్రప్రభుత్వం తీర్పు న్యాయమైనదని పేర్కొంటూ, ఈ వివాదం ఇంతటితో సమసిపోగలదని ఆశాభావం వెలిబుచ్చిన విషయాన్ని శ్రీ గోపాలకృష్ణయ్య ఉదహరించారు

నదీజలాల పంపిణీ విషయంలో కేంద్రప్రభుత్వం తీర్పును సవరించాలని మహారాష్ట్ర ప్రభుత్వం పటుబట్టి, కేంద్రం అందుకు అంగీకరించక పోవడంలో 1961వ సంవత్సరం ఒప్పందాన్ని సవరించరాదని ఆంధ్రప్రదేశ్ తన వాదాన్ని పునరుద్ఘాటించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని శ్రీ గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

నగరంలో రాష్ట్ర స్వర్ణకారులసభ

హైదరాబాద్, ఆగస్టు 2 (ఎ.ఎన్.ఎస్)

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలందు ఉన్న బాలుగు స్వర్ణ కారుల సంస్థలమధ్య ఐక్యత సాధించడానికి గతనెల 27, 28 29 తేదీలందు ఇక్కడ ఫీల్ ఖానాలోని వైశ్యభవనంలో జరిగిన స్వర్ణ కారుల మహాసభకు శ్రీ యం. గోవిందాచారి అధ్యక్షత వహించారు. తెలంగాణాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 8వందల మంది. స్వర్ణకారుల జాతీయ శ్రేణులు గా మహాసభకు హాజరైనారు. సభకు హాజరైన ప్రముఖులలో శ్రీ వై. యస్. రావు కలరు. శ్రీ గోవిందాచారి తమ అధ్యక్ష ప్రసంగంలో స్వర్ణ కారుల సంస్థల మధ్య సమైక్యత నెలకొనవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు. స్వర్ణ కారుల నందరిని ఒక త్రాటిమీదికి తీసుకురావడమే ఈ సభ ధ్యేయమన్నారాయన తర్వాత శ్రీ వై. ఎస్. రావు మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమల మంత్రి నలహా సంప్రదింపులతో తాము. గోవిందాచారి సంయుక్తంగా స్వర్ణ కారుల కొరకుకృషి చేస్తామన్నారు.

సెప్టెంబర్‌లో గోవా నూతన గవర్నర్ పదవీ స్వీకారం

భాంబే, ఆగస్టు 2 (పి.టి.ఐ.)

గోవా,డయ్యూ,దామన్ ప్రాంతాల కొత్త లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన శ్రీ ఎం ఆర్. సచ్‌దేవ్ గవర్నర్ పదవి బాధ్యతలను శ్రీ టి శివశంకర్ నుంచి వచ్చే సెప్టెంబరులో స్వీకరిస్తారని అధికార రీత్యా తెలుస్తున్నది.

శ్రీ సచ్‌దేవ్ గోవాకు బయలుదేరే సమయంలో బొంబాయిలోని గోవనులు తమ ప్రాంతంలో ఈనెల 25న జరుపే సన్మాన సభకు ఆయన హాజరవుతారు.

బీహార్ స్వతంత్రపార్టీ ఎం.ఎల్.ఏ. ఎన్నిక రద్దు

పాట్నా, ఆగస్టు 2 (యు.ఎన్.ఐ)

బీహార్ రాష్ట్ర అసెంబ్లీకి స్వతంత్ర పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన రామనగర్ రాజా శ్రీ నారాయణ విజ్రాసాన్ ఎన్నికను రద్దుచేస్తూ పశ్చిమ ఎన్నికల ట్రిబ్యూనల్ జడ్జి శ్రీ బి ఎస్. త్రిపాటి తీర్పునిచ్చారు. రామనగర్ రాజా. గత జనరల్ ఎన్నికలలో చంపరాన్ జిల్లా రామనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కేదార్ పాండేతో పోటీచేసి 8వేలఓట్ల మెజారిటీతో బీహార్ అసెంబ్లీకి ఎన్నికైనారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కేదార్ పాండే రాష్ట్రమాజీ డిప్యూటీ మంత్రికూడాను.

శ్రీ మెహదీనవాజ్ జంగ్ ఉస్మానియా వైద్యమహా కళాశాల సందర్శనలు

హైదరాబాద్, ఆగస్టు 2 (పి.ఆ.)

గుజరాత్ గవర్నర్ నవాబ్‌జంగ్ నేడు ఇక్కడ సుప్రసిద్ధ వైద్య కళాశాలలో వైద్యవిద్యార్థులు పూర్వోత్తరాలను పరిశీలించారు ధోవజ్ సందర్శించారు.

రాష్ట్రవైద్యశాఖాధికారి డాక్టర్ ఎ. టి యం. ఎ. ఖాదర్, ఉస్మానియా వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాకీర్ అల్వారి, ఈ విభాగం డైరెక్టర్ డాక్టర్ డి. వి. సుబ్బారెడ్డి శ్రీ నవాజ్ జంగ్‌కు స్వాగతం చెప్పారు.

ఈ విభాగంలోని వివిధ ఉపశాఖలపై చలన చిత్ర నిర్మాణం, మ్యూజియం లైబ్రరీ, పరిశోధన కేంద్రాల ఏర్పాటు గంధప్రమరణ జరగాలని శ్రీ నవాజ్ జంగ్ సూచించారు.

పరిశ్రమలలో బంగారు వాడకానికి పర్మిట్లు

కంట్రోలుబోర్డు ప్రకటన

బొంబాయి, ఆగస్టు 2

పారిశ

అణ్వాస్త్ర నిషేధ సమస్యపై పరిశీలనకు ప్రపంచ మహాసభ

వివిధ రాజ్యాలకు చైనా ప్రధాని లేఖలు

పెకింగ్, ఆగస్టు 2 (రాయిటర్)

అణ్వాస్త్రాల నిషేధం నిర్మూలనాన్ని గురించి చర్చించడానికి అన్ని రాజ్యాల అధిపతులతో ప్రపంచ మహాసభను ఏర్పాటు చేయాలన్న తమ ప్రతిపాదనను ఆచరణలో పెట్టడానికి చైనా ప్రభుత్వం నేడు శీఘ్రగతిని చర్యలు గైకొన్నది.

నేటి మధ్యాహ్నం పెకింగ్‌లోని విదేశ దౌత్య కార్యాలయాల అధిపతులందరిని విదేశాంగశాఖకు పిలిపించి ఈ ప్రతిపాదనలు పొందు పరుస్తూ చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై అయారాజ్యాధినేతలకు వ్రాసిన లేఖలను వారికి అందజేసినట్లు అధికార ప్రతినిధి ఒక్కరు చెప్పారు.

అరేబియా, అమెరికా, బ్రిటన్ లు పశ్చిమ పారం మాస్కోలో సంతకంచేయనున్న పాక్షిక అణ్వాస్త్రపరీక్షల నిషేధ ఒప్పందాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, జూలై 31వ తేదీనాడు చైనా ప్రభుత్వం చేసిన ప్రకటనలో తొలిసారిగా ఈ ప్రతిపాదనలు సూచించడం జరిగినది

ఫ్రాన్సు అమెరికాలతోసహా పెకింగులో దౌత్యకార్యాలయాలు లేని ఇతర దేశాలకు ఈ ప్రతిపాదనలను ఇతర మార్గాలద్వారా పంపుతారని భావిస్తున్నారు.

రాష్ట్రంలో ప్రణాళికకు ప్రత్యేక శాఖ

(1వ పేజీ తరువాయి)

అభివృద్ధికి నిరంతరం పరిశీలిస్తుంది. చట్టబద్ధమైన బోర్డులు, కార్పొరేషన్లు, ట్రేడింగ్, బ్యాంకింగ్ వగైరా ఆర్థిక అంశాలను ప్రత్యేకంగా పరిశీలిస్తుంది. ప్రాంతాలవారీగా సమతుల్య వృద్ధికి సంబంధించిన విషయాలుకూడా ఇదిపరిశీలిస్తుంది.

ప్రణాళికా విభాగం ఇది రాష్ట్ర సాంఘిక, ఆర్థికాభివృద్ధికై దీర్ఘకాలిక ప్రణాళికలు, ప్రవేటురంగం ప్రణాళికలు, జిల్లా, బ్లాకు ప్రణాళికలు, మునిసిపల్ ప్రణాళికలుకూడా తమభాగంరూపొందిస్తుంది పురోగతి, సమీక్ష సమన్వయం [illegible] సంబంధించిన విషయాలను [illegible]

[illegible]

మానవశక్తి [illegible] సమ పరిశీలనను ఒకవడం, అవసర [illegible] వివిధ వర్గాలకు చెందిన సుశిక్షితులను సమకూర్చుకొనడానికి తగిన చర్యలను తీసుకోవడం— వీటితోపాటు పంచాయతీ రాజ్ సంస్థల నిర్వహణ కార్యక్రమాలపై కూడా యీ విభాగం పరిశీలనలు ఒరుపుతుంది. విభజనానంతరం యీ రెండు శాఖలు విడివిడిగా 'ప్రణాళికాశాఖ' పంచాయతీరాజ్ శాఖ'లుగా పిలువబడతాయి.

ప్రణాళికాశాఖ కార్యదర్శి అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనరుగాను, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి పంచాయతీరాజ్ కమిషనరుగాను వ్యవహరిస్తారు.

ప్రణాళిక పంచాయతీరాజ్యశాఖలో ప్రస్తుతం భాగంగా ఉన్న ప్లానింగ్ విభాగంలోని పదవులనూ, ఆర్థిక గణాంక శాఖలో ఉన్న ప్లానింగ్ విభాగంలోని పదవులను 1968 సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రణాళికశాఖకు మార్చడం జరుగుతుంది. ఆర్థిక గణాంక శాఖలోని ప్లానింగ్ విభాగంలో మిగులు పదవులను అదే తేదీనుంచి రద్దుచేయడం జరుగుతుంది.

1968 సెప్టెంబరు 1వ తేదీనుంచి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి పదవిని ఏర్పాటు చేయడానికి మంజూరీ లభించింది. యీ ఉద్యోగం శాశ్వాతంగా ఒక సంవత్సరం వరకు ఉంటుంది.

యీ పదవిలో నియమించబడే అధికారిని బట్టి ఈ ఉద్యోగం సీనియర్ స్కేల్ లో గాని ఐ.ఎ.ఎస్. సెలక్షన్ గ్రేడ్ లో గాని ఉంటుంది. ఈ రాష్ట్రం నుంచి ఐ.ఎ.ఎస్. కేడర్ లో జూనియర్ అదనపు పదవిగా దీనిని పరిగణించడం జరుగుతుంది

క్రొత్తగా ఏర్పడే ప్రణాళికాశాఖలో నియామకం జరిగిన తేదీనుంచి ఒక సంవత్సరానికై అదనపు పదవులను ఏర్పాటు చేయడానికి కూడా మంజూరీ లభించింది.

జైలెక్టర్లు డిప్యూటీ డైరెక్టర్ల సీనియర్ పదవులలో ప్రస్తుతానికి రెండు పదవులను భర్తీ చేయడం జరుగుతుంది యేగాక పదవులలో నియామకం జరగవలసిన పద్ధతి పూసాల తర్వాత పరిశీలించడం జరుగుతుంది.

ఆర్థిక, గణాంకశాఖ, క్రొత్తగా ఏర్పడే ప్రణాళికాశాఖ పరిపాలనా నిర్వహణలో ఉంటుంది, ప్రస్తుత ప్రణాళిక పంచాయితీరాజ్ శాఖలోనూ, ఆర్థిక గణాంక శాఖలోనూ ఉన్న నాన్ గజిటెడ్ ఉద్యోగ సిబ్బందిని క్రొత్తగా ఏర్పడే ప్రణాళికా శాఖలోని ఉద్యోగాలలోకి మార్చడం జరుగుతుంది.

చైనా సేనల సమీకరణపై కొమింటాంగ్ ప్రతినిధి ధ్రువీకరణ

తైపే, ఆగస్టు 2 (ఎఎఫ్)

ఇండియా పోరుగున ఉన్న దక్షిణ చైనా ప్రాంతాలలో చైనీస్ కమ్యూనిస్టు సేనల మోహరింపు కొనసాగుతూ ఉన్నట్టు ఇటీవల తమ రక్షణమంత్రిత్వశాఖకు సమాచారం అందినదని కొమింటాంగ్ చైనా జాతీయరక్షణ శాఖ ప్రతినిధిఎయిర్ అడ్మిరల్ పై యు-షెన్ నేడు ధ్రువపరచినారు.

కొరియలో పోరాటం సాగించిన చైనీస్ వైమానిక, పదాతి దళ విభాగాలు ఆగ్నేయ చైనా సముద్రతీరంలో కేంద్రీకరించ బడుతున్నాయని ఆయన అన్నారు.

తాయివాన్ జలసంధిలో చైనా సైనిక సాహసానికి పూనుకోవచ్చునని ఆయన హెచ్చరించారు.

అరబ్ విమాన ప్రమాదంలో మృతులకై అన్వేషణ విరమణ

బొంబాయి, ఆగస్టు 2 (పి టి ఐ)

గత ఆదివారంనాడు ఇక్కడ సముద్రంలో 68 మంది ప్రయాణికులతో సహా పోయిన యునైటెడ్ అరబ్ ఎయిర్ లైన్స్‌కు చెందిన కామెట్ జెట్ విమానం కొరకు భారత నావికాశాఖకు చెందిన నౌకలు 5 రోజులుగా జరుపుతున్న అన్వేషణకు లాభం లేక నేడు విరమించాయి.

సముద్ర వాతావరణం సరిగాలేనందువల్ల ఈ గాలింపు సాగించటం దుర్లభమని తోచి నౌకలు తమ గాలింపు కార్యక్రమాన్ని విరమించు కొన్నట్టు నౌకాశాఖ ప్రతినిధి ఒకరు తెలియ చేశారు వాతావరణం అనుకూలిస్తే వర్షా ఋతు వాతావరణం మరల విమానాన్నిగాలించడానికై ప్రయత్నించటం జరుగుతుందన్నారాయన.

ఉత్తర సరిహద్దు, కాంగోలలో ఘనతర సేవకు ప్రశంసలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2

ఉత్తర సరిహద్దులలోను, కాంగోలోను యుద్ధ చర్యలు జరుగుతున్న సందర్భంలో భూసైనిక సిబ్బంది ప్రధాని నుంచి రక్షణ మంత్రికి ఇందిన అధికార వర్గాలలో భూసైన్యం తాలూకు 39 మంది ఆఫీసర్లు, అదర్ రాంక్స్ వారిని వారు చేసిన సేవను ప్రశంసిస్తూ, పేర్కొనటం జరిగింది. భారతదేశపు గెజిట్ లో వారి పేర్లను ప్రచురించటానికి అనుమతిస్తూ రాష్ట్రపతి ఉత్తరవులు జారీచేశారు రక్షణ మంత్రిత్వశాఖ ఈ రోజున జారీ చేసిన పత్రికా ప్రకటనలో యీ విషయం తెలుపబడింది. అలా పేర్కొనబడిన వారిలో మద్రాసు రెజిమెంటుకు చెందిన లాన్స్‌నాయక్ బాలమద్రమణ్యం, సిపాయ్ ఐ. సూర్యారావు సిపాయ్ రామస్వామి కూడా ఉన్నారు

'రూర్కేలా' విస్తరణ కార్యక్రమం

ఈ నెల 12న ప్రారంభోత్సవం

రూర్కేలా, ఆగస్టు 2 (పి టి ఐ)

రూర్కేలా ఉక్కు పరిశ్రమ విస్తరణ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ నెల 12న ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ విస్తరణ కార్యక్రమం క్రింద రూర్కేలా ఉక్కు పరిశ్రమలో జరిగే ఉక్కు ఉత్పత్తి శక్తి ఒక మిలియన్ టన్నులనుంచి 1.5కు మిలియన్ టన్నుల పెరుగుతుంది. ఈ సందర్భంలో నేడు ఒక ప్రకటన విడుదలైనది.

గ్రామీణ పరిశ్రమలకు సహాయ

అహమదాబాదులో ఖాదీ మండలి సమావేశం

అహమదాబాద్, ఆగస్టు 2

వంటనూనెలపై ఎక్సైజ్ సుంకాన్ని రద్దు చేయడం ఫలితంగా నూనె మిల్లుల పోటీని గానుగనూనె ఉత్పత్తిదారులు తట్టుకునేందుకు వీలుగా 1968 జూలై 16వ తేదీ నుంచి గానుగనూనె అమ్మకంపై కిలోకు 6 నయాపైసల సబ్సిడీ యివ్వడానికి భారతప్రభుత్వం అంగీకరించిందని ఖాదీ గ్రామ పరిశ్రమల మండలి అధ్యక్షులు శ్రీయు ఎన్. థెబర్ వెల్లడించారు ఈ మండలి అహమదాబాద్‌లో 1968 జూలై 30, 31 తేదీలలో సమావేశమయింది,

పర్యావరణ సంఘంతోనూ భారత ప్రభుత్వంతోనూ తాను జరిపిన చర్చలను గురించి ప్రస్తావించి, ఖాదీ అమ్మకాలపై ముడరాకుబదులు వేతనసబ్సిడిలేని విషయాన్ని పరిశీలించేందుకు ఆగస్టు [illegible] సమావేశ [illegible] ఏర్పాటు చేయబడ్డాన శ్రీ థెబర్ సూచించారు.

సరిపాడు ప్రాంతాలలో జరుగుతున్న కృషిని గురించి ప్రస్తావిస్తూ కాశ్మీరు, పంజాబు, హిమాచల ప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఖాదీ గ్రామ పరిశ్రమల అభివృద్ధికి రాష్ట్రస్థాయిలో సంస్థలను నియమించాలని ఆయన సూచించారు

అధికోత్పత్తికై రైతులను ప్రోత్సహించడానికి శ్రీ పాటిల్ సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 2 (పి టి ఐ)

అధికోత్పత్తి సాధించిన రైతులకు శిస్తు రెమిషన్ తో సహా ప్రోత్సాహం కలిగించే విషయమై పరిశీలన జరపవలసినదిగా కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ యస్. కె.పాటిల్ రాష్ట్ర ప్రభుత్వాలకు నేడు సిఫార్సు చేసారు.

ఇక్కడ విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్ర వ్యవసాయ, సమాజాభివృద్ధి శాఖల మంత్రుల సమావేశాన్ని శ్రీ పాటిల్ ప్రారంభిస్తూ, వ్యవసాయం లాభసాటి వృత్తిగా ప్రతిపత్తి భావిస్తేకాని వ్యవసాయ రంగం పురోగమించ జాలదని తానుచెప్పగలననిఅన్నారు ఈసమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది.

ఆహార, వ్యవసాయ సమస్యలపట్ల కృషిని సమన్వయ పరచడం అవసరమని కూడా ఆయన వక్కాణించారు

ప్రధాని చెప్పారు సూచించిన విధంగా వ్యవసాయ శాఖను ముఖ్యమంత్రి నిర్వహించడం బహుశ సాధ్యంకాని పక్షంలో, ఆహార, వ్యవసాయశాఖలు రెండిటిని ఒక మంత్రినిర్వహించాలని, ఈరెండుశాఖలకు వేర్వేరు మంత్రులను అప్పగించరాదని శ్రీ పాటిల్ కోరారు, ఈ బాధ్యతలను ధైర్యంగా ఎదుర్కొనాలని ఆహార, వ్యవసాయ శాఖలకు ఒక మంత్రి నిర్వహించడం వల్ల ప్రయోజనకరమైన ఫలితాలు సిద్ధించకపోవు అని అన్నారు ఆయన,

ఆహార ధాన్యాల దిగుమతి అత్యంత భారం

విదేశ మారకానికి కట కట లాడుతున్న ఈ రోజులలో ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవడం ప్రభుత్వానికి అత్యంత భారంగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధి, సహకార రంగాలతోసహా వ్యవసాయరంగం కార్యకలాపాలను సమన్వయపరచే విషయం పరిశీలించవలసినదిగా ముఖ్యమంత్రులకు ఆయన విజ్ఞప్తి చేసారు.

ఆహార పరిస్థితి దృష్ట్యాలో రానున్న రెండు, మూడు నెలలో దేశానికి గడ్డు రోజులుగా ఉండగలవనిఅన్నారు. సంఘ వ్యతిరేక శక్తులు సృష్టించే కల్పితవార్తలను ఎదుర్కొనడానికి, ధరలను అదుపులో పెట్టడానికి గోదామునిల్వలుచాలా తోడ్పడగలవని చెబుతూ, బియ్యం, చక్కెర విషయంలో కూడా నిల్వలు చేర్చడానికి సంకల్పించినట్టు ప్రకటించారు.

దేశంలో అయిదు లక్షల టన్నుల చక్కెర నిల్వలుకలవనీ, అయితే రక్షణ అవసరాలకొరకు అవసరమైన విదేశ మారకాన్ని ఆర్జించే నిమిత్తం ఈ నిల్వలను విని యోగించవలసి ఉంటుందని అన్నారు.

వ్యవసాయరంగం పరిస్థితి గురించి, మూడవ ప్రణాళికా లక్ష్యాల సాధనకు గైకొనవలసిన చర్యలగురించి ఈ సమావేశం చర్చ జరుపుతుంది.

శ్రీ పాటిల్ ప్రసంగానికి పూర్వం, కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ మాట్లాడుతూ దేశ ఆర్థిక పురోభివృద్ధికి వ్యవసాయ రంగం ఒక సవాలుగా పరిణమించినదని అన్నారు. మంత్రులు, అధికారులు, రైతులు సహకరించి కృషి చేయడం ద్వారా ఈ పరిస్థితిని ఎదుర్కొనగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.



దివాన్ దేవ్‌డీ నిజామ్ బాగ్‌లో ఉస్మానియా వైద్యకళాశాలవారి వైద్యశాస్త్ర చరిత్ర విభాగాన్ని గుజరాత్ గవర్నర్ శ్రీ మొహిదీ నవాజ్ జంగ్ ఆగస్టు 2వ తేదీనాడు సందర్శించారు గవర్నర్ మ్యూయమ్‌ను తిలకిస్తున్న దృశ్యం

రెండు బిల్లులను ఆమోదించి నిరవధికంగా కౌన్సిల్ వాయిదా

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు ఆగస్టు 2

ఆంధ్రప్రదేశ్ అమ్మకంపన్ను రద్దుబిల్లును ఆంధ్రప్రదేశ్ మోటారు స్పిరిటు బిల్లును అసెంబ్లీ ఆమోదించిన స్వరూపంలో ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు ఆమోదించి నిరవధికంగా వాయిదావేసింది.

అమ్మకంపన్ను సవరణ బిల్లుపై చర్చ సమయంలో ప్రతిపక్షసభ్యులుముఖ్యంగా ఉపాధ్యాయ నియోజకవర్గ సభ్యులు—నోట్సు పుస్తకాలపై అమ్మకం పన్నును మినహాయించాలని పదేపదే కోరారు చర్చకుఆర్థికమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి సమాధానమిస్తూ పాఠశాల, కాలేజీల అచ్చుపుస్తకాలపై అమ్మకం పన్నును రద్దుచేస్తూ ఒకసవరణను ఇదివరకేఅసెంబ్లీ ఆమోదించిందనీ కొన్ని విలాసవస్తువులపై తప్ప ఈ బిల్లులో క్రొత్తగా వేటిపైన పన్నులు విధించబోవడం లేదనీ చెప్పారు

అనేక దఫాలుగా అమ్మకం పన్నును విధించబడే కొన్ని నిత్యజీవితావసర వస్తువులను, ఒకేదఫా అమ్మకం పన్నువిధింపబడే జాబితాలోకి మార్చి ఎక్కువ సమయము కల్పించారనికూడా ఆయన అన్నారు

ప్రభుత్వ ఉద్యోగాన్ని అభివృద్ధిచేసే పరిశ్రమ ఉత్పత్తి మార్గాలు పెరిగి రాష్ట్ర పారిశ్రామికంగా అభివృద్ధి చెందినప్పుడే ఆహార ధాన్యాలపైన ఇతర జీవితావసర వస్తువులపైన పన్నులను తగ్గించడంగాని మినహాయించడం గాని ఆలోచించడం జరుగుతుందని ఆర్థిక మంత్రి తమ సమాధానంలో చెప్పారు

పన్ను విధించబడే జాబితా నుండి కొన్నిటు కిరసనాయిలు, టీ, కాఫీ లను తొలగించాలనీ ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై విధించే జరిమానాను తగ్గించాలనీ ట్రిబ్యునల్స్‌లో న్యాయాధికారులను మాత్రమే నియోగించాలనీ ప్రతిపక్ష సభ్యులు చేసిన అన్ని సవరణ ప్రతిపాదనలను కౌన్సిల్ తిరస్కరించింది

ధరలు పెరుగుదల

ప్రస్తుత బిల్లులో పన్నుల రేటు మహెచ్చింపబడలేదనే విషయాన్ని అంగీకరిస్తూ అమ్మకంపన్ను క్రింద ప్రజలకు కొంత సహాయాన్ని కలుగజేయాలని కమ్యూనిస్టు ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ తమ ప్రసంగంలో అన్నారు. అయిదు సంవత్సరాల క్రితం పన్నును విధించబడే జాబితాను రూపొందించినప్పుడు ధరలు తక్కువగా ఉన్న వన్న సత్యాన్ని ప్రభుత్వం జ్ఞప్తియందుంచుకోవాలన్నారు ఇప్పుడుఅత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పటికీ కేంద్ర బడ్జెటు అమలులోనికి రాగానే ప్రజల జీవిత వ్యయ ప్రమాణం, మార్కెటు ధరలు పెరిగి పోయాయని కూడా ఆయన అన్నారు. బార్టర్ లోకవాదం తమ నివేదికలో అమ్మకం పన్ను ఆదాయం 31 శాతం పెరిగిందని అంగీకరించడం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని నిరూపిస్తూంన్నారు. ఈ కారణం వలన క్రింది మధ్య తరగతికి చెందిన ప్రజల నిత్యావసర వస్తువులపై అమ్మకం పన్నుపై కొంత సరళత నాసహాయం ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే పొగాకు మొత్తం ఎక్సైజ్ సుంకం విధించబడుతుందని శ్రీ మొహియుద్దీన్ విమర్శించారు. మరి దినుసులపైన మందులపైన అమ్మకం పన్నును మినహాయించాలని అన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎమ్. ఆనందం మాట్లాడుతూ పన్ను ఎగవేసినందుకు విధించే జరిమానా ఎక్కువగా ఉన్నదనీ, చట్టాన్ని ఉల్లంఘించే వారికి జరిమానా బదులు జరాగార శిక్ష విధించినట్లే ఒక గుణపాఠంగా ఉండగలదనీ సూచించారు.

కేమన్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అజాపూర్ రహమాన్ మాట్లాడుతూ అత్యవసర ఆహార దినుసులపైన ఇతర నిత్యజీవితావసర వస్తువులపైన అమ్మకం పన్ను విధించడం మన పోషిస్తున్న సమాజ వ్యవస్థ ముఖ్యోద్దేశాలకే విరుద్ధమనీ అమెరికా వంటి ధనికవర్గ దేశాలలో కూడా పప్పులు, పాలు, మాంసము, కూరగాయలు, వార్తా పత్రికలు మొదలైన వాటిమీద అమ్మకం పన్ను లేదనీ అన్నారు.

పాటిల్ రాజీనామా

(1వ పేజీ తరువాయి)

దాని ఉపాధ్యక్షుడైన శ్రీ గుల్జారీలాల్ నందాతో తమకు ఉన్న విభేదాలను కొన్ని వర్గాలలో ప్రచారం మిచ్చిన తీరు పట్లశ్రీ పాటిల్ అత్యంతవారాన్ని ప్రకటించారని తెలుస్తున్నది

తమ ఈ అభిప్రాయాన్ని గురించి శ్రీ పాటిల్ ప్రధానికి వ్రాసినట్టు కూడా అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఇది ఇలా ఉండగా ప్రస్తుత పరిస్థితులలో శ్రీ బాబూ జగజీవన్ రామ్ మంత్రివర్గంనుండి నిష్క్రమించ రాదని భావిస్తున్నందున మంత్రి వర్గంలోని కొందరు సీనియర్ సభ్యులు విభేదాలను పరిష్కరించడానికి తమ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు

పాటిల్ మౌనం

కొంత మంది విలేకరులు వెళ్ళి కలుసగా శ్రీ పాటిల్ తమ రాజీనామాపై ఎట్టి వ్యాఖ్యానమూ చేయడానికి నిరాకరించారు

శ్రీ పాటిల్ తమ హైదరాబాద్ పర్యటనను రద్దు చేసుకున్నారు

ఆహార సమస్య ప్రత్యేకించి ధరల విధానాన్ని గురించి ప్లానింగ్ కమిషన్, ఆహార మంత్రి మధ్య ఇటీవల చర్చల పరంపర సాగుతూనేవున్నది నేడు "యోజనా భవన్"లో జరిగిన సమావేశంలో శ్రీ పాటిల్, శ్రీ నందా, ప్లానింగ్ కమిషన్‌లోని అయన సహచరులు కొందరితో చర్చలు జరిపారు ఈ సమావేశంలో ఆహార పరిస్థితిపై తమతమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా ప్రకటించు కొన్నట్టు తెలుస్తున్నది.

ఆహార విధానం విషయంలో మంత్రి వర్గం కాని, ప్లానింగ్ కమిషన్ కాని ఇచ్చిన సూచనలు వేటినీ ఆహార మంత్రిత్వ శాఖ ఎన్నడూ అడిగమించ లేదని ఆ శాఖకు చెందినవారు నేడు పేర్కొన్నారు. అందుచేత ఈ శాఖకు ప్లానింగ్ కమిషన్‌కు అంత తీవ్రమైన విభేదాలు ఉంటే ప్రస్తావే లేదని వారన్నారు

ఆహార మంత్రిత్వశాఖ టోకు చిల్లర వ్యాపారానికి సంబంధించిన నిర్మాణాన్ని ఎన్నడూ వ్యతిరేకించలేదని. అయితే యుద్ధ సమయంలో ఉన్నటువంటి కంట్రోళ్ల విధింపును అవి పోవాలను కష్టం కలిగిస్తాయనే కారణాన వ్యతిరేకించినదని అన్నారు.

ధరలు తగ్గినపట

ఈ వర్గాలవారు చెప్పిన దాని బట్టి గోధుమల కొనుగోలులో సహా ఆహార ధాన్యాల ధరలు 1961 స్థాయి (అంటే అత్యధిక పంట నిండిన సంవత్సరం) కన్న ఇప్పుడు తక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ధరలలో పెరుగుదల అనేది బియ్యం, చక్కెరవిషయంలో మాత్రమే చక్కెర విషయంలో ఏర్పడిన సమస్యలు అత్యవసర పరిస్థితి అనుసరించిన విశేష మారకం ఆదాయం గాలెక్కెరను ఎగుమతి చేయడంవల్ల [illegible] ఒక సమస్యగా [illegible] శ్రీ పాటిల్ అమెరికా సహాయంతో నిల్వ అను సర్దాలు చేయడానికి అమెరికా పెట్టు పంపిణీలు [illegible] వచ్చారు.

శ్రీ పాటిల్ రెపు ప్రధానిని కలుసుకుంటారు.

చైనా అనుకూలవైఖరి విడనాడితేనే కమ్యూనిస్టు డెటెన్యూల విడుదల

పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సేన్ స్పష్టీకరణ

కలకత్తా ఆగస్టు 2 (పి.టి.ఐ)

చైనాకు పక్కాశాంతి చేసి, దేశరక్షణకు, భద్రతకు ఎసరుపెట్టబోరని తనకు విశ్వాసం ఏర్పడినపక్షంలో, నిర్బంధంలో ఉన్న కమ్యూనిస్టులు సందరినీ విడుదల చేయడానికితనకుఅభ్యంతరంలేదనిపశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేన్ నేడు రాష్ట్ర అసెంబ్లీలోవెల్లడించారు.

ఇతర రాష్ట్రాలవలె కాకుండా పశ్చిమ బెంగాల్ లో కమ్యూనిస్టుల మధ్య చీలిక ఏర్పడిందనీ చైనా అనుకూల వర్గం, రష్యాఅనుకూలవర్గం అని బెంగాల్ కమ్యూనిస్టులు రెండు విభిన్న వర్గాలుగా చీలి పోయినటురువు పరచే చిహ్నాలు తనవద్దకలవని శ్రీ సేన్ పేర్కొన్నారు.

దేశపరిస్థితులలోనివచ్చినమార్పుదృష్ట్యా అత్యవసర పరిస్థితిని ఉపసంహరించాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకించిన సందర్భంలో ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

భారత కమ్యూనిస్టులకు చైనానుండి ఆర్థికసహాయం

ప్రజల మనోస్థైర్యంపై దెబ్బతీసే విధంగా ఇండియాలో ఒక ఉద్యమం ప్రారంభించడానికి భారతకమ్యూనిస్టులు చైనా కమ్యూనిస్టు పార్టీ నుండి ఆర్థిక సహాయం పొందుతున్నారని హైదరాబాదు త్రి శ్రీమతి పూర్ణాంతి ముఖర్జీ ఆరోపించారు ప్రజాభిప్రాయం గురించి కమ్యూనిస్టులు తప్పుడు అంచనాలు చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

తీర్మానం ఓటుమి

కమ్యూనిస్టుల తీర్మానంపై ఓటింగ్ జరగాలని కాంగ్రెస్ సభ్యులు పట్టుబట్టిన కారణంగా వోటింగ్ జరిగింది. తీర్మానానికి వ్యతిరేకంగా 109 వోటు వచ్చాయి. పి. యస్.పి, ఫార్వర్డ్ బ్లాక్ లోకి సేవకి సంఘ సభ్యులు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేసారు.

రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీ, రెవల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులు తటస్థంగా ఉండి పోయారు

పడకపూర్ కుటుంబ హత్యకేసులో నిందితులకు మరణదండన

కరీంనగర్, ఆగస్టు 2 (ఎ. ఎన్. ఎస్)

పడకపూర్ కుటుంబ హత్యకేసులో నిందితులు సూరాపాక ముత్యాలు పుట్ట బుచ్చి రాములకు సెషన్స్ జడ్జి శ్రీ బగన్నారావు మరణదండన విధించారు.

మరో ముగ్గురు నిందితులు, కొమరాం రామచందర్, గొట్టి కనకయ్య, [illegible] వెంకటయ్యను జడ్జి వదిలేశారు

1962 సెప్టెంబర్ 7,8 తేదీలమధ్య రాత్రి పడకపూర్ గ్రామంలో ఒక సన్నిధిద్దతో సహా ఐదు గురు సభ్యులుకల కుటుంబం యావత్తూ నిందితులుమార్చి చేశారని ఆరోపణ చేశారని ప్రాసిక్యూషన్ వాదన.

పాకిస్తాన్‌లో ప్రతిపక్షాల ఐక్య సంఘటన

రావల్పిండి ఆగస్టు 2 (పి.టి.ఐ.)

పాకిస్తాన్ అసెంబ్లీ రెండు [illegible] ఎన్నికలలో ప్రతిపక్షాలు బరిలో నిలుచుటకూ తీర్మానించాయి. [illegible] అధ్యక్షుడు ఖాన్ అబ్దుల్ వలీఖాన్ ప్రకటించారు.

సామరస్యంగా నదీ జలాల వివాద పరిష్కారం: శ్రీ నిజలింగప్ప దృఢవిశ్వాసం

హైదరాబాదు- ఆగస్టు 2

(ఆంధ్రభూమి ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర మైసూరు ముఖ్యమంత్రులు తమలో తాము చర్చించుకుని ఒక ఒప్పందానికి వచ్చి కృష్ణా—గోదావరి నదుల నీటి పంపకం తగాయిదాను పరిష్కరించు కోవాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ ఒక నిజ్ఞప్తి చేశారు.

తాము ముగ్గురూ కలసి ఈ విషయముపై చర్చలు కొనసాగించి నట్లయితే ఒక పరిష్కారానికి రాగలమనే విశ్వాసాన్ని వెల్లడిచేశారు. ఎక్కువ మందికి ఎక్కువ లాభసాటిగాఉండేవిధంగ ఈ సమస్యను పరిష్కరించడం తమఆశయమన్నారు.

నృపతుంగ ఉన్నత పాఠశాల ఆవరణలో మ్యూనైన్సు కాలేజీ, నృపతుంగ ఉన్నతపాఠశాల సంయుక్తంగా ఏర్పాటు చేసిన శ్రీ ఎన్ సంజీవరెడ్డి 61 వ జన్మదినోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప పై విధంగ అన్నారు ఈ విషయంపై సాగుతున్న తగాయిదా కార్యాభర్తల మధ్య సాగే గృహ సంబంధ తగాయిదా వంటిదని ఆయన వర్ణించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో మాట్లాడుతూ మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలకు నష్టం కలిగించే ఏ విషయంలోనూ తాను పాలు పంచుకోనని శ్రీ శైలం మల్లికార్జునస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రధాని నెహ్రూకు చేసిన వాగ్దానాన్ని జ్ఞప్తికి తెచ్చారు అనలు నదీజలాల పంపకం విషయంలో అభిప్రాయ బుభ్నాయంటే తాను నమ్మనని గోదావరిలో కావలసినంత నీరు ఉండడమేకాక అందులో 92 శాతము నిరుపయోగమై సముద్రములో కలిసి పోతున్నదని ఆయన చెప్పారు. గోదావరిలో నీరుతగడం 80 లేక 40 సంవత్సరాల వరకు సంభవించదనీ అంత వరకు ఏ రాష్ట్రమైనా కావలసినంత నీరు ఉపయోగించు కొనుటకు స్వేచ్ఛ ఉటుందనీ కూడా ఆయన అన్నారు. మహారాష్ట్రలో వారికి ఎన్ని ప్రాజెక్టులు కావాలన్నా కట్టుకొనవచ్చునని అలానే మన రాష్ట్రంలోనికి వచ్చే నీరు మనకు కావలసింది మనం ఉపయోగించుకోగా ఇంకా నీరుమిగిలి ఉండగలదనీ కూడా శ్రీ సంజీవరెడ్డి అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ ఈ నదీ జలాల సమస్య అతి చిన్న విషయమనీ, విశాల దృక్పథంతోపరిశీలిస్తే అసలు అభిప్రాయ భేదాలనే కావు లేదనీ ఈ కారణం చేతనే శాంతి వరకు ఈ సమస్యపై గత 18 నెలల లెజిస్లేచర్సులోనూ బయటాకూడా ఎక్కువ మాట్లాడడం కాని తన అభిప్రాయాన్ని వెల్లడి చెయడం కాని జరుగలేదనీ అన్నారు తాను ముఖావంగా ఉండడంవల్ల పార్టీలోని విమర్శలకు గురికావలసి వచ్చినప్పటికీ తన పట్టు విడలేదని అన్నారు. వచ్చేతరం వారికి ఇప్పటి కొట్లాటలను సంక్రమింపజేయడం కాక వీలొంతమేలునుకలుగజేయాలని తాను ఎప్పుడూ ఆశిస్తుంటానని చెప్పారు.

ఇప్పుడు జరిగే పరిష్కారం దేశం మొత్తానికి మేలు కలిగేటట్లు చూడాలని అన్నారు. మహారాష్ట్రలోనిపోలాపూర్ ప్రాంతాన్ని మైసూరులోని బిజాపూర్ పరిసరాలను తానిమధ్య సందర్శించిన ప్పుడు ప్రతిచోటా ప్రాజెక్టుల నిర్మాణం జరగటం గమనించి సంతోషించాలనీ అన్నారు. త్వరలో మైసూరులోని ఎగువ కృష్ణా ప్రాజెక్టుకు ప్రధాని నెహ్రూ శంకుస్థాపన జరుపగలరని వెల్లడిచేశారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు పరిపాలనా దక్షతకు దోహదమిస్తాయనే ఉద్దేశ్యంతో ఏర్పాటుచేయబడ్డాయన

వ్యాపార సరళి

కొత్తూరి సీతయ్య గుప్త

ఫోన్ 41255

100 మీలోగ్రాముల తూకం

శుక్రవారం 2-8-1963

నల్లబియ్యం కొ॥	76-00	80-00
నల్లబియ్యం	64-00	72-00
కొద్దు బియ్యం	50-00	53-00
గొల్లె బియ్యం	45-00	46-00
అప్పుడు	53-00	58-00
19 నెం మీ	52-00	58-00
తెల్లజొన్నలు	64-00	66-00
తెల్ల జొన్నలు	39-00	44-00
పచ్చజొన్నలు	84-00	86-00
తప్పి	29-00	88-00
పసుపు	140-00	148-00
పెద్ద కందులు	60-00	65-00
సన్న కందులు	52-00	62-00
పెసలు	40-00	44-00
మినుములు	58-00	64-00
సెనగలు	45-00	47-50
బఠాణీలు	80-00	81-00
నెల్లం	82-00	100-00
మిర్చి	220-00	270-00
చింతపండు	40-00	70-00
ఉల్లిగడ్డ	24-00	27-50
గోధుమలు ఐ	50-00	65-00
మక్కగోధుమలు	52-00	55-00
కుసుమలు	44-50	47-50
నువ్వులు	80-00	95-00
యిలాతి పలుకు	74-00	78-00
పెద్ద యిలాతి	105-00	107-00
అముదాలు	55-00	58-50
వత్తిగింజలు	84-50	86-50
మూకె	17-25	17-50
పెద్ద కందిపప్పు	86-00	88-00
చిన్నకందిపప్పు	76-00	78-00
మినప పప్పు	85-00	90-00
పెసర పప్పు	57-00	59-00
పుటగ పప్పు	52-50	58-00
సిరిపెసర పప్పు	72-00	73-00
అంబపప్పు	47-00	48-00
దనియాలు	55-00	6 -00
ఇలాతికాయ	60-00	70-00
ఎల్లిగడ్డ	75-00	94-00

బొంబాయి మార్కెట్

బొంబాయి ఆగస్టు 2	
బులియన్ నిండి కెడి	229-00
	97-00
[illegible]	2150
ఉక్కుపారం	15-00
లవంగాలు	800-00
మిరియాలు	150-00
రాగిముక్క	578-00
సీసం	200-00
తగరం	260-00
కొబ్బరిమూకె	27-62

అణ్వస్త్ర రాజ్యాలకు చైనీ[illegible] బానిసలు తాబోరట

మాస్కో ఒప్పందాన్ని విమర్శిస్తూ పెకింగ్ పత్రిక వ్యాఖ్య

హాంగ్ కాంగ్, ఆగస్టు 2 (రాయిటర్)

ఎట్టిపరిస్థితులలోనూ చైనా ప్రభుత్వం కానీ, చైనా ప్రజలు కానీ అణ్వస్త్రాల బానిసలు కావటం కల్ల అని అణ్వస్త్ర నిషేధ పాక్షిక ఒప్పందాన్ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక 'పీపుల్స్ డెయిలీ' పేర్కొన్నది. 'పీపుల్స్ డెయిలీ' పత్రిక తన సంపాదకీయంలో పూర్తిగా అణ్వస్త్రాలను నిషేధించేందుకు, నాశనం చేసేందుకు ప్రపంచ వాయుధుల చర్చలు జరగాలని చైనా పట్టుత్వం కోరిన విషయం ప్రస్తావించి బలం వున్న వారి రాజకీయాల రోజులు పోయాయి ప్రపంచానికి సంబంధించిన ముఖ్య విషయాలు కొద్ది మంది బలవంతులు నిర్ణయించటానికి వీలు లేదు అని పేర్కొన్నది.

అణ్వస్త్రాలను నిషేధించి అణ్వస్త్ర యుద్ధాల నుంచి రక్షించే విషయాన్ని ప్రపంచంలో అన్ని రాజ్యాలవారు కలిసి చర్చించాలని పీపుల్స్ డెయిలీ వ్రాసింది.

యెమెన్ రాజధానిపై రాజరిక బలాల ముట్టడి

అమ్మాన్ ఆగస్టు 2 (రాయిటర్)

యెమెన్ రాజరిక వర్గాలవారు కొందరు ఇటీవల రాజధాని నగరాలలో ఒక పైన పొవనగరాన్ని ముట్టడించి 10 మంది ఈజిప్టు సైనికులను చంపారని మెక్కా రేడియో నిన్నరాత్రి తెలియజేసింది. వారు చాల మంది సైనికులను గాయపరచినట్లు మిగిలిన సైనికులను దెబ్బతుని పోయినట్లు గూడా మెక్కా రేడియో తెలియజేసింది.

రాజ ప్రధాన కార్యాలయం జారీ చేసిన అధికార ప్రకటనా రాన్ని పేర్కొంటూ మెక్కా రేడియో రాజ వంశీయులు తమ్మట్టువారి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని, తెహామా శేల ప్రాంతంలో ఈజిప్టు గ్రామాలను ఆక్రమించుకున్నారని ప్రకటించింది.

సంస్కృతవిద్యా కార్యక్రమాలలో తగ్గింపు జరగదు

తిరుపతిలో కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం స్నాతకోత్సవప్రసంగంలో డాక్టర్ శ్రీమాలి హామీ

తిరుపతి ఆగస్టు 2

విద్యా కార్యక్రమాలను ముఖ్యంగా సంస్కృత భాషాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను తగ్గించడం జరగదని, కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీమాలి నిన్న ఇక్కడ అన్నారు.

కేంద్రీయసంస్కృతవిద్యాపీఠం ప్రథమ స్నాతకోత్సవంలో ఉపన్యసిస్తూ డాక్టర్ శ్రీ మాలి పై విధంగా హామీ నిచ్చారు. కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం అభివృద్ధికి ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడగలదని చేతనైన సహాయం ఏదైనా చేయగలదని కూడా శ్రీమాలి హామీ నిచ్చారు

ఈ విద్యాపీఠం ఒక పెద్ద పరిశోధనా కేంద్రంగా రూపొందగలదన్న ఆశాభావాన్ని కేంద్ర విద్యామంత్రి వ్యక్తం చేసారు.

సంస్కృత గ్రంథాలను సంకలనం చేయడం ప్రచురించడంతోపాటు అధునాతన శాస్త్రీయ పద్ధతులలో సంస్కృత భాషాబోధన చేయడం కూడా అవసరమని డాక్టర్ శ్రీమాలి ఉద్ఘాటించారు

విద్యాపీఠ స్నాతకోత్సవంలో 28 మంది విద్యార్థులకు డిప్లొమాలు ప్రదానం చేయబడినవి

తిరుపతి దేవస్థానంవారు, విద్యాపీఠానికి విరాళంగా ఇచ్చిన పది లక్షల రూపాయల చెక్కునుకూడా డాక్టర్ శ్రీమాలి నిన్న స్వీకరించి దానిని విద్యాపీఠం అధ్యక్షునికి అందచేసారు.

ఖిలాయ్ ఉక్కు కర్మాగారంద్వారా 3కోట్ల విదేశమారకం ఆర్జన

రాంచీ, ఆగస్టు 2 (పి టి ఐ)

ఖిలాయ్ స్టీల్ ప్రాజెక్టునకు, యింతవరకు 36 మిలియనుల రూపాయల మేరకు విదేశ మారక ద్రవ్యం లభించినట్టు. యీ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీ ఇంద్రజీత్ సింగ్ యిబ్బాళ చెప్పారు

ఈ ప్రాజెక్టు 1961—62వ సంవత్సరంలో ఆర్జించిన వరకు అదాయం 36 18 మిలియనుల రూపాయలని ఆయన అన్నారు.

ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీ ఇంద్రజీత్ సింగ్ ఖిలాయిలో పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ యిలా చెప్పారు

ఈ ప్రాజెక్టుయొక్క ఉత్పత్తి ప్రమాణం, ప్రస్తుతపు ఒక మిలియను టన్నుల నుండి 1965వ సంవత్సరాంతానికి 2 కోట్ల మిలియనుల టన్నులకు వృద్ధియైనపుడు దినివల్ల మంచి లాభాలు వస్తాయి.

ఈ లక్ష్యసిద్ధికోసం వచ్చే సంవత్సరం మే, ఆగస్టు మాసాలలో ఒక యూనిట్ బ్లాస్టు ఫర్నేసును ఒక యూనిటు బ్యాటరీపైన కోక్ ను ఏర్పరుస్తారు.

బ్లాస్టు ఫర్నేసువల్ల దినమువకు రెండువేలు టన్నుల ముడి యినుము ఉత్పత్తి అవుతుంది

ఈ ఆర్థిక సంవత్సరమునుండి స్టీలు ఉత్పత్తిలో కోక్ వినియోగప్రమాణం తగ్గిందని శ్రీ ఇంద్రజీత్ సింగ్ చెప్పారు. ఇంతకు పూర్వం ఖిలాయిప్లాంటు, ఒక టన్నుస్టీలును ఉత్పత్తి చేయటానికి, మూడు కిలోగ్రాముల కోక్ నుపయోగించింది,

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖిలాయ్ ప్లాంటుయొక్క ఉత్పత్తి వ్యయము నూటికి 15వరకు తగ్గుతుందని అంచనా వేసినట్టు జనరల్ మేనేజర్ చెప్పారు. నిర్మాణ వ్యయము కూడా కనిష్ట ప్రమాణానికి తగ్గుతుందని ఆయన అన్నారు.

ఖిలాయి ప్లాంటులో పనిచేస్తున్న భారతీయ ఇంజనీరులను అట్లుగా రష్యా దేశమునకుపంపి అక్కడ, వారికి శిక్షణ అయినట్టు ప్రమాణానికి తగ్గుతుందని ఆయన అన్నారు.

ఖిలాయి ప్లాంటులో పనిచేస్తున్న భారతీయ ఇంజనీరులను అట్లుగా రష్యా దేశమునకుపంపి అక్కడ, వారికి శిక్షణ యిప్పిస్తారు. వారికి అక్కడ మాతనంగా నెలకొల్పిన బ్లాస్టు ఫర్నేసు పనిచేసే విధానంలో తరిఫీదును యిస్తారు.

ఉభయబెర్లిన్ల మధ్య అధికంగా పలాయనాలు

బెర్లిన్, ఆగస్టు 2 (యు ఎన్.ఐ)

ఇటీవల పశ్చిమ జర్మనీలోకి వలసవచ్చే వారిసంఖ్య వృద్ధియౌతూంది కమ్యూనిస్టులు బెర్లిన్ నగరంలో నిర్మించిన గోడ తూర్పు, పశ్చిమ బెర్లిన్లుగా విభజిస్తూందని, కొద్దిదినాల క్రితం పట్టుపు దక్షిణ ప్రాంతంలోకి వలసవచ్చిన ఇద్దరు తూర్పుజర్మనీసోల్జరులుయిబ్బాళ చెప్పారు

శ్రీయుతులు హెన్ హీన్జ్ (వయసు 20), టి మాస్ ఫ్రెడ్ (వయసు 21)లు యిలా అన్నారు: "వలస వెడుతున్నవారి సంఖ్య అధికంగా వుంది ఇతరులకు స్థానం కల్పించటం కోసం, పరిహద్దు దళాలనుండి 70శాతం సిబ్బందిని తొలగిస్తారు.

పరిహద్దులోపనిచేస్తున్న వారు త్వరలో వారి గృహాలకు వెడతారు.

కాబట్టి వారు పరిహద్దులో వున్నంత కాలంలో తమ విధ్యుక్త విధులను శ్రద్ధాపూర్వకంగా నిర్వర్తిస్తున్నారు.

గత మార్చి నెలనుండి తూర్పు బెర్లిన్‌లో నివసిస్తున్న పునరావాసులు పశ్చిమబెర్లిన్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ యిలా చెప్పారు:

తూర్పు బెర్లిన్‌లోని పౌరులదృష్టిలో విషయాలు తెలియనివారు తీసికట్టుగా ఉన్నారు వారి గ్రామాలలోని పరిస్థితులు వీధర్పంగా లేవు వీరికి గ్రామాలయందలి ప్రజలతో సన్నిహితపరిచయాలు ఉన్నాయి. తూర్పుబెర్లిన్ వంటి అపరిచిత ప్రదేశంలో వారు పరాయివారుగా ఉన్నారు. వారు సైనిక దుస్తులు దరించినపుడు ప్రజలు వీరిపట్ల ఉదాసీనంగా ప్రవర్తిస్తున్నారు ప్రాంతీయప్రాంతంలో పనిచేస్తున్న సోల్జర్లలో మాటికి ముప్పైమంది మాత్రం కమ్యూనిస్టు ప్రభుత్వంపట్ల విశ్వాసం కలిగిఉన్నారు. ప్రమాదకరమైన సంమర్దణ తటస్థిస్తే, సైనికులలోని అధిక సంఖ్యాకులు. పశ్చిమ పాంతాన్ని పరిత్యజిస్తారు.

వారు సైనిక దళాలలో చేరినపుడు ప్రభుత్వాల "సరిహద్దు రక్షణ చర్యలు" సక్రమంగానే ఉన్నట్టు అంగీకరించారు. కాని వారు ఈ గోడను మొదటి పర్యాయం చూడగానే తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు.

పశ్చిమ జర్మనీ రేడియోవార్తా ప్రసారాలు వినకూడదని తూర్పు జర్మనీ దేశస్థులందరికి కట్టడి చేసినప్పటికి, పారిదరుపశ్చిమ జర్మనీరేడియో కేంద్రాలనుండి ప్రసారమయ్యే వార్తలనువింటున్నారు.

వారు ఈ గోడవద్ద తమ ఉద్యోగ నిర్వహణలో మన్నప్పుడు జేబులో యిమిడే ట్రాన్సిస్టర్ రేడియోలు వినియోగిస్తున్నారు.

సరిహద్దు సైనికదళాలు పునరావాసులపై తుపాకి కాల్పులు జరిపినపుడు అవి ఎందువల్ల సహజంగా గురితప్పుతున్నవో, పశ్చిమజర్మనీ పత్రికావిలేఖరులు ప్రశ్నించారు తూర్పు జర్మనీ సోల్జర్లు మామూలుగా గురితప్పాలనే ఉద్దేశ్యపూర్వకంగా చేస్తున్నట్టు వారు జవాబు చెప్పారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 2(యు. ఎన్. ఐ)

చైనీస్ దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం సాగుతున్న మహా తర జాతీయ కృషిని ప్రస్తుతిస్తూ ఈ సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీచేస్తారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయాలు

(1 వ పేజీ తరువాయి)

మించ వలసిందిగా ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ పి. జైన్‌ను పార్లమెంటరీ బోర్డు ఆదేశించింది తన నిర్ణయాన్ని ప్రకటనకుగాను ఈ నెల 7 వ తేదీ వారు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని జరపవద్దని యు. పి. ముఖ్యమంత్రి శ్రీ పి. బి గుప్తను బోర్డు ఆదేశించింది.

నేటి సమావేశంలో గైకొన్న నిర్ణయాలకు అనుగుణంగా యు పి మంత్రివర్గంలోని ప్రత్యర్థివర్గాలవారిని త్వరలో ఢిల్లీకి పిలిపించి విభేదాలను పరిష్కరించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య కృషి చేయగలరని అధిష్ఠానవర్గానికి చెందిన అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

నేటి సమావేశానికి ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి. శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ జగజీవన్ రామ్ శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ కె. కె. షా. శ్రీ జగన్నాథరావు చంద్రికి, శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం హాజరైనారు.

యు. పి మంత్రివర్గం సుండి శ్రీ అల్లురాయ్‌శాస్త్రి నిష్క్రమణనుపురస్కరించుకొని ముఖ్యమంత్రికి రాజీనామాలు సమర్పించిన నడుగురు మంత్రులు. ఉన్న మంత్రులను ఢిల్లీకి రావలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు కోరినట్టు పార్టీ వర్గాలవారు తెలుపుతున్నారు. ఈ సమావేశ ఫలితం తేలేవరకూ శ్రీ గుప్త ఏ విధమైన నిర్ణయం గైకొనరు.

శ్రీ అల్లురాయ్‌శాస్త్రి కూడా తన వాదాన్ని కాంగ్రెస్ అధ్యక్షునికి నివేదించుకోవచ్చునని ఆ వర్గాలవారు అంటున్నారు. మధ్యప్రదేశ్ పంజాబ్, కేరళ, ఒరిస్సా రాష్ట్రాలలో ఏర్పడిన ముఖ్యతగాదాల పరిష్కారానికి కూడా ఇదేవిధమైన పద్ధతిని అనుసరించడం జరుగుతుంది,

పార్లమెంటరీ బోర్డు తీర్మానాలు

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ బోర్డు నేటి సమావేశంలో ఆమోదించిన తీర్మానాల పూర్తి పాఠం:—

(1) ఇటీవలి కాలంలో పార్టీలో ముఠాకలహాలు ఎక్కువ కావడం అత్యంత శోచనీయం. కాంగ్రెస్ వాదులు బాహాటంగా పత్రికా ప్రకటనల ద్వారా పరస్పరం విమర్శించుకొంటున్నారు. సమస్య పెద్దదై పార్టీలో బాహాటంగా వివాదాలకు దిగవద్దని కాంగ్రెస్ వాదులకు పార్లమెంటరీబోర్డు విజ్ఞప్తి చేస్తున్నది. కాంగ్రెస్ వాదులు బహిరంగంగా విమర్శించుకోవడం బాధనీయంకాదు తమలో తాము వివాదాలను పరిష్కరించుకోవడం సాధ్యపడని సందర్భాలలో వారు కాంగ్రెస్ అధ్యక్షునికి నివేదించాలి. ఆయన ఇరువర్గాల వారిని పిలిపించి వారి వాదాలను విన్న మీదటనే తుదిని ర్ణయం గైకొనాలి, ఈ ఆదేశాలను పాటించని వారిపై శిక్షా క్రమశిక్షణాచర్యలు గైకొనడం అవసరమని పార్లమెంటరీబోర్డు అభిప్రాయపడుతున్నది,

పార్టీ విధానాలపై బహిరంగ విమర్శలు

మౌలికమైన పార్టీ విధానాలను కొందరు కాంగ్రెస్ వాదులు బహిరంగంగా విమర్శించడం శోచనీయమని పార్లమెంటరీ బోర్డు భావిస్తున్నది. కాంగ్రెస్ వాదులు తమ అభిప్రాయాలను పార్టీ సమావేశాలలో నిర్భయంగా ప్రకటించవచ్చు అయితే కాంగ్రెస్ మౌలిక విధానాలను వారు బహిరంగంగా విమర్శించ పూనుకోరాదు. అలా విమర్శించడం క్రమశిక్షణోల్లంఘనగా పరిగణించడం జరుగుతుంది. క్రమశిక్షణను కాపాడటం అత్యావశ్యకమని 1951 ఏప్రిల్ 8 వ తేదీన వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానాన్ని, దానిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు గైకొనాలనీ, ముఖ్యంగా కాని, వ్యక్తిగతంగా కాని స్వప్రయోజనాలతో వ్యవహరించే ధోరణిని అరికట్టాలనీ ఆ పిమ్మట ఆమోదించిన తీర్మానాన్ని పార్లమెంటరీ బోర్డు నేడు కాంగ్రెస్ వాదులకు గుర్తు చేసింది. ఈ రెండు తీర్మానాలను పాటించవలసిందిగా కాంగ్రెస్ వాదులకు బోర్డు విజ్ఞప్తి చేస్తున్నది. వాటిని ఉల్లంఘించడం క్రమశిక్షణా రాహిత్యంగా భావించి తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ వారులకు బోర్డు హెచ్చరిక చేస్తున్నది.

కె. కె. షా వివరణ

తీర్మానాలు వెంటనే అమలులోకి వచ్చాయని, కొన్ని రాష్ట్రాలలో వివాదపడుతున్న కాంగ్రెసువారులను కాంగ్రెస్ అధ్యక్షుడు త్వరలోనే పిలువనంపగలరని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె షా పత్రికావిలేఖరులకుచెప్పారు

యు. పి మంత్రివర్గ సంక్షోభం విషయంలో నిర్దిష్ట నిర్ణయం గైకొనడంపట్ల శాసనసభా పార్టీ నాయకుడుగా ఎవరుండాలనేప్రశ్న పరిష్కరించడానికి అధిష్ఠానవర్గం బాధ్యత తీసుకోవడానికి దృఢత సు తెలియజెసినట్లేనని ఆయన అన్నారు

పార్టీనాయకునిపైన విశ్వాసం ప్రకటించడానికి, లేదా నాయకుని ఎన్నిక జరపడానికి శాసనసభా పార్టీ సమావేశం జరుగవలసిన అవసరం లేదనిఆయన అన్నారు.

సమావేశానంతరం ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శులు సమావేశం వివరాలనుగూర్చి పత్రికా విలేఖరులతో మాట్లాడుతున్న సందర్భంలో విలేకరులు ఎక్కువగా యు. పి. వ్యవహారాలపైనే ప్రశ్నలడిగారు.

శాసనసభా పార్టీ. పి. సి. సి. సమావేశాలు జరుగకుండా చేసినంత మాత్రానయు. పి. పార్టీలో అభిప్రాయభేదాలు సమసి పోతాయా? అని ప్రశ్నించగా నేనిప్పుడు స్పష్టమైన జవాబు చెప్పను. కాంగ్రెసు అధ్యక్షుడు తిరుగుబాటుదారులను కలుసుకొని ఆ తరువాత నిర్ణయం తీసుకుంటారు. సత్వరితమే కలుగగలదని ఆశిద్దాం అన్నారాయన.

పార్టీ అంతర్గత విభేదాలపై ఇదివరకు ఆమోదించిన తీర్మానాలకు ఇప్పుడు ఆమోదించిన తీర్మానానికి ఉన్న భేదమేమిటి? అని ప్రశ్నించగా విభేదాలను గూర్చి బహిరంగంగా చర్చించకోవడం, వాదోపవాదాలు సాగించడం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమైన చర్యగా భావించబడుతుందని శ్రీ షా అన్నారు,

ఇవ్వాళ్లు కాంగ్రెస్ వాదులు వ్యక్తిగతంగా కాంగ్రెస్ అధ్యక్షున్ని కలుసుకొంటే వారు ఇకముందు అధ్యక్షుడే వివాదపడుతున్న వారిని రప్పించి ఏదో ఒక నిర్ణయం తీసుకొమ్మని కోరుతారని ఆయన వివరించారు,

ఒరిస్సా, మధ్యప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో తలెత్తిన వివాదాల గురించి వివరంగా పరిశీలించారా అని ప్రశ్నించగా అన్నివివాదాలను దృష్టిలో ఉంచుకొని ఒక్క సర్వసాధారణ సూత్రాన్ని రూపొందించడం జరిగినదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు అన్నారు.

"ఇకముందు ఘర్షణలు లోలోపలే జరుగుతుంటాయి. పత్రికలదాకా రావు అంటేనంటారా?" అని ఒకవిలేఖరి అనగానే అంతా గొల్లున నవ్వేశారు.

కొన్ని రాష్ట్రాలలో అధికార వర్గాలపై నిర్దిష్టమైన చార్జీషీట్లు గురించి పంపిస్తారని ప్రశ్నించగా బోర్డునిర్ణయం దృష్ట్యా వాటిపై పరిశీలన సాగించడం జరుగుతుందని వారు సమాధానం చెప్పారు.

మలేసియా ఒప్పందానికి సింగపూరు శాసనసభ ఆమోదం

సింగపూర్, ఆగస్టు 2 (పి. టి ఐ)

లండన్‌లో కుదిరిన మలేసియా ఒప్పందాన్ని సింగపూరు శాసనసభ నిన్న రాత్రి ఆమోదించింది. మూడు దినాల చర్చ అనంతరం ముఖ్య మంత్రి ప్రతిపాదన పైన ఓటింగు తీసుకున్నారు. ఈ చర్చలు మూడవ రాటి అర్ధరాత్రితో ముగిసినాయి

పై ఒప్పందాన్ని గురించి ముఖ్య మంత్రి ప్రతిపాదన సందర్భంలో అధికార పార్టీ ఓట్లు మాత్రమే లభించినాయి. మితవాద సభ్యులు ఓటు చేయలేదు. వామపక్షానికి చెందిన పాపులిస్టులు. యితరులు పై ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు చేశారు.

కెన్నెడీ హామీ

(1వ పేజీ తరువాయి)

వాటిని అమలుజరిపే పాటించాలనే సంకల్పించాము.

పరస్పర యుద్ధానికి దారితీసే సంఘర్షణలేమీ చెలరేగకుండా బోదనీ ఆశిస్తున్నాము అని ఆయన అన్నారు.

1970 నాటికి కమ్యూనిస్టు చైనా ప్రపంచ శాంతికి ఉపద్రవకరంగా పరిణమించ వద్దని ఆయన అన్నారు. ప్రస్తుత అంతర్జాతీయ రంగంలో చైనా ప్రమాద కరంగానే ఉన్నదని ఆయన అన్నారు.

చైనా బలాన్ని వివరిస్తూ ఇప్పటికే ఆదేశం జనాభా 70 కోట్లపైగా ఏటా కోటిన్నర చొప్పున పెరుగుతున్నదని ఆయన అన్నారు.

చైనాలో "స్టాలిన్" తరవాత సామ్యత్వం, ఇరుగుపొరుగు రాజ్యాలతో ఇండియా మినహా మిగిలినవన్నీ చిన్నవి కావడంకూడా ఆయన వివరించారు.

ఈ రాజ్యాలలో సాంఘిక రాజకీయ క్లిష్ట సమస్యలు ఇవన్నీ కూడా అక్కడి పరిస్థితి ప్రమాద భరితమేనని మాచిస్తున్నాయి. అని ఆయన అన్నారు.

కమ్యూనిజం వ్యాప్తికోసం అంతర్జాతీయ యుద్ధం జరగాలని చైనీస్ నాయకులు వాదిస్తున్నారని ఆయన అన్నారు.

"అది అత్యంత ప్రమాద భరితమైన విషయంగా మనం పరిగణిస్తున్నాము" అని కెన్నెడీ అన్నారు.

విచారణ ఫలితాలకు ఇటలీప్రభుత్వ తిరస్కృతి

రోమ్, ఆగస్టు 2 (రాయిటర్)

బోలోగ్నాయికి సమీపంలో గత [illegible] జరిగిన విమాన కళాశాల సంఘటన భారత [illegible] ఇటలీ [illegible] ఆదేశాలలో [illegible] మని ప్రకటించింది. [illegible] తీర్మానాలు సంబంధించి [illegible] తారు.

అమ్మకానికి

అమ్ముగూడ సైక్లోస్టైల్ మెషిన్ పైపున 82 ఎకరాల ఎర్రమట్టి భూమి అమ్మకానికిగలదు. వివరాలకు కంటీన్ అంజయ్య, అమ్ముగూడ చిరునామాతో సంప్రదించండి.

నేడే చూడండి! నేడే చూడండి!!

వెంకటరమణా ఫిల్మ్స్‌వారి

విష్ణుమాయ

నటీనటులు: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రఘురామయ్య శివరావు

దర్శకత్వం-సమ్మాళ్ళాపూర్ సంగీతం మల్లేశ్వరరావు

ప్యాలెస్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్ మార్కండేయ వరంగల్

నేడు, రేపు, మూడు థియేటర్లలో 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

ఆటల సమయాలలో అడ్వాన్స్ బుకింగ్ గలదు

—ధనలక్ష్మి పిక్చర్స్ వారిక —

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastry

ఆకాశవాణి

ఆదివారం 4-8-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 మ॥ప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని: (విజయవాడనుండి 8లే) 6-55 మాతృముఖావళి 7-00 తెలుగులో వార్తలు 7-15) సమ్మేళనం 7-20 సంగీతశిక్షణ 7-30 అమరవాణి 7-45 ధనంజయ పూజారి: సిగ్నల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తి పాటలు 8-30 సుబ్బరాంగీత 8-45 పిల్లలకు పాటలు ఉర్దూలో 9-00 బచ్చోంకెలియే 9-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి శ్రీలక్ష్మి కార్యక్రమం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 బాలవినోదం పిల్లల కార్యక్రమం 3-00 విజయవాడ వలె 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 అమరవాణి నగరంలోని శ్రోతలకు 7-00 తెలుగులో వార్తలు 7-15 అటలజైత్రి (ఉర్దూ) 7-30 ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 హైదరాబాద్ బి వలె 8-00 చిత్రసీమ 8-30 ఢిల్లీనుండి 8లే 8-45 నిశాంత్: నిలయ విద్యాసుడు 9-00 వస్తుశాంతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 హైదరాబాద్ బి వలె 10-30 ఆంగ్లమున వార్తలు 10-35 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

69.42 మీ (4340 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 8-30 టి. టి. సీత మీనాక్షి సుందరవన్: వయోలిన్ 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ 7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతము మధురై అయ్యర్ 2-20 హైదరాబాద్ ఎ వలె 4-00 ప్రసార సమాప్తి

60.12 మీ 4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె ప్రసార సమాప్తి జనగణమన.

6-30 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వాద్యగోష్ఠి: నిలయ విద్యాంసులు 7-45 వైజా-నిన్న, నేడు, రేపు 8-00 హైదరాబాద్ ఎ వలె 8-45 లలిత సంగీతం 8-55 హైదరాబాద్ ఎ వలె 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 సంగీతామృతం 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ మార్పు, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: ప్రార్థన గీతాలు 6-55 మాతృముఖావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి హైదరాబాద్ నుండి 8లే) 7-45 త్యాగరాజకృతిసమర్పణం: 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 దేశభక్తి గీతాలు 8-30 పాలబెల్లి పిల్లల కార్యక్రమము 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మహేంద్రవాడ బావన్న శాస్త్రి 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుండి 8లే) 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ మార్పు, ప్రసారసమాప్తి.

3-00 శ్రీశైల మహాత్మ్యం సంగీత నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 పుల్లలపేరి సోమయాజులు: వయోలిన్ 7-45 హైదరాబాద్ వలె 8-00 పుల్లలపేరి సోమయాజులు; వయోలిన్ 8-30 ఢిల్లీనుండి 8లే 8-40 ఫిల్మ్ సంగీతం 8-55 ప్రసుశాంతం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-45 లలిత సంగీతం 10-00 చెక్ మదీనాసా హెచ్ 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణ మార్పు జనగణమన.

నిజామాబాద్‌లో వైశ్య పాఠశాలకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం

నిజామాబాద్, ఆగస్టు 2

నిజామాబాదు ఆర్య వైశ్య సంఘం వారు స్థాపించిన శ్రీ నూతన వైశ్యోన్నత పాఠశాలాంతర "శ్రీ మాణిక్ భవన్" ప్రారంభోత్సవము 29-7-63 తేదీ సాయంత్రము 3-45 గంటలకు రాష్ట్రపతి శ్రీ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారిచే జరపబడెను. మంగళ వాద్య ఘోషలతో ప్రథమమున పాఠశాలా కార్య నిర్వాహక, వర్తాధ్యక్షుడు శ్రీ పార్థి బాలరాజయ్య గుప్తగారు రాష్ట్రపతిని పుష్పమాలతో సలంకరించి స్వాగతం చెప్పారు. తర్వాత శ